# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | మంగళవారం, 20 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 226 | పేజీలు 10 | వెల : 6/-


## ఈడీని మూసేస్తే బీజేపీ ఖాళీ అవుతుంది

- చాలామంది సొంత పార్టీలు పెట్టుకుంటారు
- ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)ని మూసేస్తే సగం మంది బీజేపీ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేస్తారని ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను మూసివేసి, మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్ 45ను రద్దు చేస్తే సగం మంది రాజకీయ నాయకులు బీజేపీని వీడుతారని చెప్పారు. శివరాజ్ సింగ్ చౌహాన్, వసుంధర

మిగతా 3లో..

## గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల

### 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్

హైదరాబాద్,ఫిబ్రవరి19 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్-1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు టీఎస్పీఎస్సీ పేర్కొంది. గతంలో 503 పోస్టులతో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ వెబ్‌నోట్ విడుదల చేసిన గంటల వ్యవధిలో కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. మే లేదా జూన్‌లో ప్రిలిమినరీ పరీక్ష.. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మెయిన్ పరీక్ష నిర్వహించనున్నట్లు టీఎస్పీఎస్సీ వెల్లడించింది. ఇక అభ్యర్థుల వయోపరిమితిని తెలంగాణ ప్రభుత్వం 44ఏళ్ల నుంచి 46 ఏళ్లకు పెంచిన సంగతి తెలిసిందే.

మిగతా 10లో..

# బీజేపీ పొత్తుపై ఊహాగానాలు!!

- త్వరలో ఢిల్లీకి మాజీ సీఎం కేసీఆర్!
- తాజా రాజకీయాలపై సర్వత్రా ఉత్కంఠ



హైదరాబాద్,ఫిబ్రవరి19 : తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పొత్తుపై ఊహాగానాలు వస్తున్నాయి. ఢిల్లీలో కేసీఆర్ ఎవరెవరిని కలుస్తారన్న దానిపై ఉత్కంఠ నడస్తోంది. తాజా రాజకీయాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే బయటికొస్తున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల కోసం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పార్టీని వీడారు. అయినా సరే.. కార్ ఓవర్‌లోడ్ అయింది కాబట్టి వెళ్లే వాళ్లను ఆపబోం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది బీఆర్ఎస్. వచ్చే లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చాలా ప్రెస్టేజియస్. కచ్చితంగా గెలవాలి, నిలవాలి. అందుకే, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనుకుంటోంది బీఆర్ఎస్ అధిష్టానం. ఇందుకోసం కొత్తవాళ్లకి టికెట్లు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. లేదా.. సీనియర్లకు లోక్‌సభ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా ఆలోచిస్తోంది. తుంటి ఆపరేషన్ తరువాత కేసీఆర్ కూడా లైన్‌లోకి వచ్చేశారు. నల్లగొండ సభ సూపర్ సక్సెస్ అయిందనే ఉత్సాహంతో ఉంది ఆ పార్టీ. ఓవైపు కేటీఆర్, హరీష్‌రావు నియోజకవర్గాలను చుట్టేస్తున్న వేళ, అసెంబ్లీలో ఈ ఇద్దరూ ప్రభుత్వానికి ధీటుగా సమాధానాలు చెబుతున్న వేళ.. కేసీఆర్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ బాపు అంటూ కేసీఆర్‌ను ఫోకస్ చేస్తున్నారంటూ ఓ ఉదాహరణ చూపిస్తున్నారు. మొన్న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ బాపు అనే స్లోగన్ ఒకటి హైలెట్ అయింది. ఈ ఐదేళ్ల పాటు పార్టీని

మిగతా 10లో..

## డీఎంకే పార్టీతో కమల్ హాసన్ పొత్తు

- రెండు రోజుల్లో పొత్తుపై ప్రకటన వెలువడుతుందన్న కమల్



తమిళనాడు,ఫిబ్రవరి19 : లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో సరికొత్త పొత్తు పొడవబోతోంది. అధికార డీఎంకే పార్టీతో కమల్ హాసన్‌కి చెందిన 'మక్కల్ నీది మయ్యం' పొత్తు పెట్టుకోబోతున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో పొత్తుపై ప్రకటన వెలువడుతుందని సోమవారం కమల్ హాసన్ తెలిపారు. చెన్నై ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడుతూ..

మిగతా 10లో..

## మూసీ క్లీనింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి

- మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన
- హెచ్ఎండీఏ అధికారులతో సీఎం సమీక్ష



10లో..

# తమిళనాడులో కొత్త పార్టీల హవా

- పార్టీ బలోపేతానికి హీరో విజయ్ కీలక సమావేశం
- పార్టీ దీర్ఘకాలం మనుగడ కొనసాగేలా కార్యాచరణ



చెన్నై,ఫిబ్రవరి19 : తమిళనాడులో కొత్త పార్టీల పర్వం కొనసాగుతోంది. మాస్ హీరోగా పేరున్న తమిళ హీరో విజయ్ కొత్త పార్టీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లోకి రావాలని తన అభిమానులు కోరినప్పటికీ లేటుగా వచ్చినా లేటెస్టుగా వస్తా అన్న ఫార్ములాతో దూసుకెళుతున్నారు. పార్టీ దీర్ఘకాలం మనుగడ కొనసాగేలా, పూర్తి స్థాయిలో బలం చేకూర్చుకునేందుకు కొన్ని కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఎన్నికలకు ముందు కొత్త ఓటర్లు సభ్యత్వం తీసుకుంటారని, వారిని లక్ష్యంగా చేసుకొని ముందుకు సాగాలని నిర్ణయించారు. అలాగే మహిళలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. దీంతో పాటు జిల్లాల వ్యాప్తంగా పార్టీ క్యాడర్ పై దృష్టి సారించాలని ముఖ్య సభ్యలకు సూచించారు. జిల్లాల వారిగా నమోదైన కొత్త ఓటర్ల జాబితాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విజయ్ పార్టీ సమావేశంలో కీలక నిర్ణయాలు. బూత్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్టీలో ఏ విషయంలోనైనా అధ్యక్షుడి నిర్ణయమే ఫైనల్ అనేలా ముందుకు సాగాలన్నారు. 2026 ఎన్నికలే టార్గెట్‌గా

మిగతా 10లో..

# రైతుసంఘాలకు కేంద్రం పలు ప్రతిపాదనలు

- త్వరలో నిర్ణయం తీసుకుంటామన్న రైతుసంఘాల నేతలు
- రైతుసంఘాలతో నాలుగో దఫా కేంద్రం చర్చలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : తమ డిమాండ్ల సాధనకై రైతులు.. ఢిల్లీ చలో పేరిట చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. రైతు సంఘాలతో కేంద్రం జరిపిన చర్చలు మూడుసార్లు విఫలమవ్వగా.. నాలుగో దఫా చర్చల్లో కేంద్రం రైతుసంఘాలకు కొన్ని ప్రతిపాదనలు పెట్టింది. ఆదివారం రాత్రి 8.15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ.. సోమవారం తెల్లవారుజామున 1 గంట వరకూ కొనసాగింది. ప్రభుత్వం తరపున వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ రైతు నేతలతో చర్చలు జరిపారు. సమావేశం అనంతరం.. మంత్రి పీయూష్ గోయెల్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రైతు సంఘాలతో రైతుల డిమాండ్లపై చర్చించామని, రైతులతో ఒప్పందం చేసుకున్న అనంతరం ఐదేళ్లపాటు పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని తమ బృందం రైతు సంఘాలకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ముఖ్యంగా కందులు, మినుములు, మైసూర్ పప్పు, మొక్కజొన్న పండించే సాగుదారులతో ఎన్సీసీఎఫ్, ఎన్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందాలు చేసుకుంటాయని, కొనుగోలు చేసేటపుడు వాటి పరిమాణంపై ఎలాంటి పరిమితి ఉండదని పేర్కొన్నారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను కూడా ప్రారంభిస్తామని మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు.రైతు సంఘాలకు తాము చేసిన ప్రతిపాదనలతో పంజాబ్ లో రైతుల వ్యవసాయానికి రక్షణ ఉ ంటుందన్నారు. అలాగే భూగర్భజలాలు మెరుగయ్యి..



సాగుభూములు నిస్సారంగా మారకుండా ఉంటాయన్నారు. మరోవైపు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై రైతు నేత శర్వాన్ సింగ్ పంథేర్ స్పందించారు. ప్రభుత్వ ప్రతిపాదనల గురించి సోమ, మంగళవారాల్లో తాము

మిగతా 10లో..

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం

రోస్టర్ పాయింట్లు రద్దు చేయడంతో ఆడబిడ్డలకు తీవ్ర నష్టం

రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు దారుణం

తక్షణమే జీవో 3ను వెనక్కి తీసుకోవాలి

జీవోను ఉపసంహరించుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని సోనియా గాంధీ ఆదేశించాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు

సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ఎమ్మెల్సీ కవిత లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జీవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు.

మిగతా 9లో..

TIMES OF VARTHA (20-02-24)rr_times of varha main (13-2).qxd 2/20/2024 7:10 AM Page 2



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ప్రజావాణి కార్యక్రమంలో 88 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 88 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు ఆదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ చక్రవర్తి తరుణ్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ప్రజావాణి వినతులపై తీసుకున్న చర్యల గురించి ఫిర్యాదు దారులకు తప్పనిసరిగా సమాచారం తెలియజేస్తూ, ప్రజావాణి సైట్ లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

- వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ పంజా కల్పన
- మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి






టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

అనాధ బాలలకు చేయూతనందిస్తున్న బాలవికాస సేవలు అభినందనీయమని వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ పంజా కల్పన అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలవికాస సాంఘిక స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వికాస పిల్లల జన్మదిన వేడుకల కార్యక్రమానికి వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ పంజా కల్పన, మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వికాస పిల్లలతో కలిసి అతిధులు కేక్ కట్ చేసి, పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పంజా కల్పన మాట్లాడుతూ... బాలవికాస సేవలు అమోఘమని, ఎన్నో ఏళ్ళుగా అనాధ పిల్లలను చేరదీసి వారికి అండగా ఉంటూ వారికి విద్యా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థ వ్యవస్థపాకురాలు బాల థెరిసా జింగ్రాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇతరులకు ఎంతోకొంత సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. బాలవికాస సంస్థకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వికాస బాలల కోసం కల్పన ఐదు వేల రూపాయలు విరాళం అందజేశారు. తాను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలనను అందించాలనే దృఢ సంకల్పంతో ఎంపీగా పోటీ చేయాలని అనుకుంటున్నట్లు తెలిపారు. అందరు తనకు అండగా ఉండి సహకారం అందించాలని కోరారు.

### అనాధ బాలలకు ఆసరాగా నిలిచి మానవత్వాన్ని చాటాలి

అనాధ బాలలకు అండగా నిలిచి మానవత్వం చాటాలని మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి అన్నారు. ఇతరులకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి ఎందులో దొరకదని ముఖ్యంగా అనాధ బాలలకు, అనాధ వృద్ధులకు సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఐదు వేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం వికాస పిల్లలు, బాలవికాస ప్రతినిధులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తోటకూరి రాజమణి, మాజీ ఎంపీపీ కన్నం స్వరూప, బాలవికాస ప్రోగ్రామ్ మేనేజర్ లత, కోఆర్డినేటర్ జ్యోతి, సరళ, అమూల్య, బాల వికాస ప్రతినిధులు రాణి, ఫాతిమా, సుకన్య, రమ, ఉపేంద్ర, శోభ, అనురాధ, స్వాతి, నరేష్, రమ, సుకన్య, శోభ, ఉపేంద్ర, అనాధ పిల్లలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపిత బ్రహ్మాకుమారీ ఆశీర్వాద నూతన భవన ప్రారంభం

### అందరూ ఎల్లప్పుడూ పరమాత్మ పాలనలో పాలింపబడాలి

### అలౌకిక దైవీ సోదరీమణులు సవిత, శాంత అక్కయ్యలు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి:

ప్రజలందరూ ఎల్లవేళలా ప్రియాతి ప్రియమైన అవ్యక్త బాప్ దాదా పరమాత్మ పాలనలో పాలింపబడాలని రాజయోగిని సవిత అక్కయ్య తెలిపారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రజాపిత బ్రహ్మకుమారి నూతన ఆశీర్వాద భవన ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో ఎనలేని సేవలందిస్తున్న రాజయోగిని సవిత అక్కయ్య పాల్గొని, నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తొర్రూరు పట్టణంలో బ్రహ్మ కుమారి మెడిటేషన్ సెంటర్ను బాబా ఆశిస్సులతో గత 9సం వత్సరాలుగా నడుపుతూ, ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. బాప్ దాదా బాబా దయతో, ఆశీస్సులతో సర్వుల సహకారంతో తొర్రూరు పట్టణం చింతలపల్లి రోడ్డు బొనగిరి శంకర్ రైస్ మిల్ ప్రాంతంలో నూతన భవనం నిర్మించామని అన్నారు.

### మెడిటేషన్ తోనే ఒత్తిడిని జయించి మానసిక ప్రశాంతతను పొందగలము






మెడిటేషన్ తోనే మానసిక ప్రశాంతత పొంది, ఒత్తిడిని జయిస్తామని, ప్రజలు యోగా సాధనతో శాంతికాముకులుగా మారి, మంచి లక్షణాలను అలవర్చుకుని, ఉన్నతమైన స్థానాలను పొందాలని బ్రహ్మకుమారి సవిత, శాంతి అక్కయ్యలు సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సెంటర్ నిర్వకురాలు అనిత, వివిధ సెంటర్ల నిర్వాకులు చైతన్య, వైష్ణవి, ప్రశాంతి, బి.కె.లు మాజీ కార్పొరేటర్ బోడ అనయ్ డిన్నా, వేల్పుల రమేష్, సాంబయ్య, సుధాకర్, భాస్కర్, రాజ్కుమార్, వేణు, రాజు, బ్రహ్మకుమారి అక్కయ్యలు, అన్నయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పోస్టులలో అవకతవకలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి

### హనుమకొండ కలెక్టరేట్ లో పి.డి.ఎస్.యు. వినతి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




తెలంగాణ రాష్ట్రంలో గురుకుల పోస్టుల భర్తీలో అభ్యర్థులకు అన్యాయం, అవకతవకలు జరగకుండా, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి, నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలోని కలెక్టరేట్ కార్యాలయం సూపరింటెండెంట్ పి.కృష్ణమూర్తికి పి.డి.ఎస్.యు.ఆధ్వర్యంలో ప్రతినిధి బృందంతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పదేళ్ల నిరుద్యోగుల బతుకులతో చెలగాటం ఆడిన కేసీఆర్ సర్కారుకు రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పి సాగనంపారన్నారు. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని విశ్వసించి అధికారం అప్పుచెప్పారు. కానీ గురుకుల బోర్డు అసంబద్ధ నిర్ణయాలతో వేలాదిమంది నిరుద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకులాల్లో ఉపాధ్యాయ నియామకాలలో గురుకుల బోర్డు అన్యాయమైన, వివాదాస్పద నిర్ణయాలతో అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నోటిఫికేషన్ లో పేర్కొన్న విధంగా గురుకుల ఉపాధ్యాయ నియామకాలలో మొదటగా పై స్థాయి ఉద్యోగాల (డిఎల్, జెఎల్) తర్వాత కింది స్థాయి ఉద్యోగాలు (పిజిటీ, టీజిటీ) భర్తీ చేయాలన్నారు. కాని ప్రస్తుతం అన్ని పోస్టులను ఇష్టారీతిన ఒకేసారి నియామకాలు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో ఒకే వ్యక్తి ఒకటి కన్నా ఎక్కువ ఉద్యోగాలలో ఎంపిక అవ్వడం జరుగుతుంది. కొందరు అభ్యర్థులైతే నాలుగు చొప్పున ఎంపిక అవుతున్నారు. మెజారిటీ పోస్టులకు ఇలాగే జరుగుతుందని అన్నారు. ఒక్కో అభ్యర్థి 2,3 పోస్టుల చొప్పున ఎంపిక కావడం వల్ల, మెరిట్ లో తర్వాత ఉన్న వారికి అవకాశం లేకుండా పోతుందని తెలిపారు. ఎక్కువ ఉద్యోగాలు వచ్చిన వ్యక్తి ఒక ఉద్యోగాన్ని తీసుకుని, మిగతా వాటిని వదిలేసి వెళ్లడం, ఆ ఉద్యోగాలు అలాగే ఖాళీగా ఉండిపోవడం జరుగుతుంది. ఈ విధంగా దాదాపు 3000 నుండి 3500 ఉద్యోగాలు బ్యాక్ లాగ్ పోస్టులుగా మిగిలిపోయే పరిస్థితి ఉందన్నారు. ఇలా వేల సంఖ్యలో పోస్టులు మిగిలిపోవడం వల్ల, మెరిట్ ఉండి కూడా ఉద్యోగం పొందలేక నిరుద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతారు. కావున ఇట్టి విషయమై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి, పైస్థాయి నుంచి కిందిస్థాయికి పోస్టులను భర్తీ చేసేలా, రిలింక్విష్మెంట్ ఆప్షన్, సెకెండ్ లిస్ట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. గురుకుల నియామకాల్లో జనరల్ ర్యాంక్ లిస్ట్ (జిఆర్ఎల్) ప్రకటించకపోవడంతో అభ్యర్థులకు అనేక అనుమానాలు వస్తున్నాయని, ఈ అనుమానాలను నివారించడం కోసం తక్షణమే గురుకుల సహా ఇతర పోస్టులు అన్నిటికీ జనరల్ ర్యాంక్ లిస్టును ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్ పిఎస్సి) జూనియర్ లెక్చరర్ ఫలితాలను కూడా ముందుగా ప్రకటిస్తే మరింత మందికి న్యాయం జరుగుతుంది. కావున టీఎస్పీఎస్సి జెఎల్, గురుకుల డిఎల్, జెఎల్, పిజిటీ, టీజిటీ, పిడి, పిఈటీ, లైబ్రేరియన్ పోస్టుల నియామకాలు వరుస క్రమంలో జరిపి, ప్రతిభ, అర్హత కలిగిన వేలాది నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేసి, వారి కుటుంబాల్లో సంతోషం నింపాలని కోరుతున్నామని అన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు అశోక్, ప్రవీణ్, వినయ్, అరుణ్, రామరాజు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి!!

హైదరాబాద్-ఫిబ్రవరి 19 తెలం గాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్లమెంట్ ఎన్నిక ల్లో పోటీ చేసే అభ్యర్థులపై కాం గ్రెస్ అధిష్టానంతో చర్చలు జరప నున్నారు. అలాగే నామినేటెడ్ పద వులు, పార్టీలో చేరికలపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ లోక్ సభ టిక్కెట్ల కోసం పోటీ పడు తున్న అభ్యర్థుల నుంచి దరఖా స్తులు స్వీకరించారు. ఆశావహుల నుంచి భారీ స్పందన లభించింది. ప్రతి నియోజకవర్గానికి భారీగా పోటీ నెలకొంది. ప్రతి చోట టిక్కెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. మరోవైపు పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలా మంది బలమైన నేతలు వచ్చారు. వారంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న యోచనలో ఉన్నారు.

# దేశంలో కేవలం శివాజీకే ఎక్కువ విగ్రహాలున్నాయి : ఎంపీ అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణాలో మొట్టమొదటి రాతి కట్టడంతో నిర్మించిన శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని,దేశంలో ఎక్కువ విగ్రహాలున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అతను కేవలం ఛత్రపతి శివాజీ మాత్రమే అని ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌హాజయంతిని పురస్కరించుకొని ఎడపల్లి మండల కేంద్రంలోహావిర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎంపీ ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈమేరకు సోమవారం శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించి, విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ...దేశ చరిత్రలో ఎంతో మంది మహారాజులున్నా కేవలం శివాజీ మహారాజ్ కు మాత్రమే దేశంలో అనేక విగ్రహాలున్న గొప్ప రాజన్నారు. హిందూ ధర్మ పరిరక్షుడైన శివాజీ మహారాజ్ జయంతిని దేశం మొత్తంలో ప్రతీ గ్రామంలో ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఔరంగజేబు దేశాన్ని కొల్లగొట్టే ప్రయత్నంను శివాజీ అడ్డుకోవడంతో 400 సంవత్సరాల తర్వాత కూడా శివాజీ మహారాజ్ జయంతిని జరుపుకొంటున్నామని పేర్కొన్నారు. హిందువులకు ఇవ్వాల్సిన హిందూ దేశాన్ని ఇవ్వకుండా ఆనాటి ప్రభుత్వం దేశాన్ని అశాస్త్రీ యంగా విభజించిందన్నారు. ఆనాటి ప్రభుత్వం హిందువులకు, దేశానికి చేసిన అన్యాయమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆనాడు సర్దార్ వల్లభబాయ్ పటేల్ అనే శివాజీ లేకపోయి ఉంటే ఈరోజు మనం ఇలా ఉండేవాళ్ళం కాదన్నారు. శివాజీ జయంతి రోజు సర్దార్ పటేల్ ను సైతం స్మరించు కోవాలన్నారు. దేశంలో ఈరోజు ముగ్గురు ఆముగ్గురు శివాజీలు మోడీ,యోగి,అమిత్ షాలే అన్నారు. రోహింగ్యాలను, బంగ్లాదేశీయులు వెల్లగొట్టబ డతారని ఎన్ ఆర్ సి కి అడ్డు తగులుతున్నారని,రాజ్యాంగ రచయిత అంబేద్కర్ చెప్పిన విధంగా జనాభా నియంత్రణ, యూనిఫామ్ సివిల్ కోడ్ అమలులోకి తీసుకురావడానికి కృషి చేస్తే దాన్ని గౌరవించడం లేదన్నారు. దేశంలో ఇప్పుడు జరగబోయే ఎన్నికలు శివాజీకి, ఔరంగజేబు కు మధ్య అని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా పెద్ద ఎత్తున శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం దానికి గ్రామ యువత, ప్రజాప్రతినిధులు, ప్రజలు వివిధ వర్గాల వారు సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, విగ్రహ దాత సోదరుడు కోయ వెంకటేశ్వర రావు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్, ఎంపీటీసీలు మనిషా, స్రవంతి, మాజీ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, శివాజీ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు రామచందర్, బీజేపీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పలువురు మాజీ సర్పంచులు, శివాజీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ బిఅరెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
20-02-2024
3

# ఓటరు జాబితాలో తప్పిదాలకు ఆస్కారం ఉండకూడదు

## పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ పరిశీలన జరపాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. జాబితాలో మార్పులు - చేర్పులు, పేర్ల తొలగింపులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో సీ.ఈ.ఓ సమీక్ష జరిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం-6, ఫారం -7, ఫారం-8 దరఖాస్తులను రోజువారీగా పరిశీలిస్తూ, వెంటదివెంట పరిష్కరించేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. వాటిని ఆన్లైన్ లో అప్ లోడ్ చేయించాలన్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు నిర్దిష్ట గడువులోపు గుర్తింపు కార్డులు చేరేలా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, ఈ-ఓటరు ఐ.డీని హెల్ప్ లైన్ యాప్ ద్వారా కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చుననే విషయాన్ని ఓటర్లకు తెలియజేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఈఓ సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రా లను జాగ్రత్తగా గుర్తించాలని, వయో వృద్ధులు, సెక్స్ వర్కర్లు, దివ్యంగులైన ఓటర్లను గుర్తించేందుకు, వారు పోలింగ్ లో పాల్గొనేలా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే జరిపించాలన్నారు. ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ,యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అన్ని కళాశాలలలో స్పెషల్ క్యాంపైన్ చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి చేపడుతున్న చర్యలకు సంబంధించి ఎప్పటికప్పుడు తమకు నివేదికలు పంపించాలన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు.

### ఓటరు జాబితా పక్కాగా రూపొందేల పకడ్బందీ పరిశీలన జరపాలి...

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ముగిసిన అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ.ఆర్.ఓలతో సమీక్ష జరిపారు. ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా అన్ని స్థాయిలలో పకడ్బందీ పరిశీలన జరపాలని ఆదేశించారు. ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల వారు ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. 2024 ఏప్రిల్ 01 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారి నుండి సైతం దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గుర్తించే క్రమంలో అదనపు సిబ్బంది సైతం అందుబాటులో ఉండేలా (రిజర్వ్) చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా 10 శాతం మేర అదనంగా సెక్టోరల్ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో మార్పులు-చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిశీలనను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మృతి చెందిన ఓటర్ల పేర్ల తొలగింపు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి, మరణ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన మీదటే ఓటరు జాబితా నుండి పేరు తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి సురేష్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, భుజంగరావు, సహాయ ఈ.ఆర్.ఓలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి



### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. ఛత్రపతి శివాజీ 394వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నీలం రామచంద్ర భవన్లో న్యూడెమోక్రసీ అధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నిఘలర్పించారు.అనంతరం ఆకుల పాపయ్య మాట్లాడుతూ చత్రపతి శివాజీ రాజరిక పద్ధతులకు, బ్రాహ్మణ వాదులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని, తన రాజ్యంలో అన్ని కులాల వారికి మతాల వారికి సమాన ప్రాధాన్యం ఇచ్చేవాడని, మరాఠా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాడని, కింది జాతివాడని బ్రాహ్మణులు పట్టాభిషేకం చేయలేదని, కులమత గోడల్ని భారతదేశంలో బద్దలు కొట్టాలని ఆయన ఆశయ సాధనవైపు అందరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూమన్న, శివ కుమార్, రాజు, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

# 21న జిల్లాస్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

### వివరాలు వెల్లడించిన జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి ఆంద్యాల లింగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21న సీనియర్ మెన్ కబడ్డీ జట్టు ఎంపిక నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంద్యాల లింగయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర సంఘ నేతృత్వంలో వచ్చే నెల మార్చి 2 నుంచి 4వ తేదీలలో 70వ సీనియర్ పురుషుల అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్లోని పైలాన్ కాలనీలో ఆ జిల్లా కబడ్డీ సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీ పురుషుల జట్టు ఎంపికల ప్రక్రియ ఈనెల 21న బుధవారం స్థానిక జిల్లా స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదాన ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నామన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ ఎంపిక ప్రక్రియలో అత్యుత్తమ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నామన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారుల వ్యక్తిగత శరీర బరువు 85 కిలోల లోపు ఉండాలన్నారు. కావున నిజామాబాద్ జిల్లాలోని సీనియర్ పురుషుల కబడ్డీ క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొని జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్ పోటీలలో కోసం జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు సంఘ ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నమన్నారు. మిగతా వివరాల కోసం 94403 55999 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

# గుర్తు తెలియ మృతదేహం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల బోర్గం (కె) చెరువులో, గుర్తు తెలియని పురుషుని శవం లభ్యంమయ్యింది. మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపిన ప్రకారం,వివరాలు ఇలాయున్నాయి.బోర్గం (కె) చెరువులో శవం యున్నదని కార్పొరేటర్ 2 రై సింగ్,మాక్లూర్ పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించడముతో పోలీసులు వెళ్లి చూడగా, చెరువులో గుర్తు తెలియని మగ మృతదేహం నీటిపై తెలుతూ ఒడ్డుప్రక్కన కనిపించింది. మృతుని మొకం గుర్తు పట్టలేకుండా యున్నదని, గడ్డం మరియి తలవేంట్రూకలు, తెలుపు రంగులో యున్నాయని పోలీసులు తెలిపారు. మృతుడు లైట్ నలుపురంగు జీన్స్ ప్యాంట్, నలుపురంగు ఫుల్ హాండ్స్ షర్ట్ ధరించి యున్నాడు . 35 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి యుంటుందని,ఎత్తు దాదాపు 5.7 ఫీట్స్ యుంటాడని తెలిపారు.ఈ ఆనవాల ప్రకారం మృతదేహనికి అంబందించినవారు ఎవరైన యుంటే, మాక్లూర్ పోలీసులని సంప్రదించాలని, మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపారు

# ఇంటిగ్రేటెడ్ హాస్టల్లోని సమస్యలు పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో గల ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ స్కూల్ హాస్టల్ పరిసరాలలో నిలిచి ఉంటున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో డిఆర్డిఏ పిడి కి యూనిటీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ హాస్టల్, ఆనంద నిలయం, వికలాంగుల సంక్షేమ హాస్టల్, ఎస్సీ స్కూల్ హాస్టల్ ఒకే పరిసర ప్రాంతాల్లో ఉన్నాయని, అయితే గత 45 రోజుల నుంచి డ్రైనేజీ సంబంధించి చెత్త అంతా హాస్టల్ ప్రాంగణం లో పేరుకుపోయి ఉండడంతో దుర్వాసన రావడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంబంధిత హాస్టల్ వార్డెన్స్ కు ఫిర్యాదు చేస్తే తాత్కాలికంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించారే తప్ప పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. అలాగే లీక్ అవుతున్న డ్రైనేజీ వల్ల విద్యార్థులకు తరచు ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హాస్టల్ విద్యార్థులందరితో రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు వేణు, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పి డి ఎస్ యు కళాశాల కమిటీ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపల్ వేణుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.నాగేష్, ఎం. డి. సలీం మాట్లాడుతూ, గ్రంథాలయంలో విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు, కాంపిటీటివ్ పుస్తకాలు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా కళాశాలలో పీజీ, డిగ్రీ సంబంధించిన ల్యాబ్, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పీజీ విద్యార్థులకు బోధించడానికి సరిపడా బోధకులు లేరని, పీజీ ప్రతి డిపార్ట్మెంట్లో పేపర్ కి ఒకరు చొప్పున నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు నేర్చుకోవడానికి స్పెషల్ గా తరగతులు ఉండేవి. కానీ ఇప్పుడు లేవనీ వాటిని మరలా పునరుద్ధరించాలని కోరారు. స్పోకెన్ ఇంగ్లీష్ స్పెషల్ తరగతులు మొదలుపెట్టి విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడే విధంగా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయ కార్యదర్శి ఎం.డి. నజీర్, కోశాధికారి అరుణ్, నాయకులు వర్ధన్, మంగ, పుష్ప, రాగవి, సోనీ తదితరులు పాల్గొన్నారు.

# మాక్లూర్లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

### కాషాయ జెండా ఎగురవేసిన మాజీ సర్పంచ్.. యువత బైక్ ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రములో యువత ఆధ్వర్యములో చత్రపతి శివాజీ మాహారాజ్ జయంతిని సోమవారం ఘనంగా జరుపకొని స్వీట్లు పంచుకొన్నారు. ముందుగా యువత బస్ స్టాండ్ నుండి గ్రామ విధులగుండా, గ్రామ నడివీధివరకు, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా, మాక్లూర్ మాజీ సర్పంచ్ బి అశోక్ రావు, శివాజీ విగ్రహానికి పూల మాలవేసి, కాషాయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భముగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, మొగుల్ సామ్రాజ్యాన్ని ఎదురించిన దైర్యశాలి అన్నారు. ఆయన చిననాటినుండి మొగుల దాడులలో హిందూమతం అంతరించి పోతుందని, అందరు చేతులెతసే వేల ఆయనముందుకొచ్చి వారితో యుద్ధం చేసి హిందుత్వాన్ని కాపాడాడని అన్నారు.శివాజీ మహారాజ్ తనతల్లి దగ్గర పరమత సహనం,మహిళపట్ల గౌరవం, నేర్చుకున్నారని అన్నారు.శివాజీ స్నేహితుల్లో మహమ్మదీయులు యుండేవారని తన సైనిక వ్యవస్థలో అనేకమంది ముస్లీమ్ లు యుండె వారని, వారికి సముచిత, సర్వమతాలను స్థానం కల్పించారని అన్నారు.కార్యక్రమములో వీరితోపాటు బారాస మాజీ అధ్యక్షులు తిరుమల నర్సాగౌడ్, గాంధీ గౌడ్, దర్గల సాయిలు, యువకులు రవియాదవ్, రవిగౌడ్, హన్మగౌడ్, శ్రావణ్, పవన్, మేకలరమణ, నరేష్ యాదవ్, అశోక్ యాదవ్, రాకేష్ యాదవ్, లక్కీ, సాయికుమార్, సాయి, రాజేంద్రప్రసాద్, శివ, సతీష్,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



# ఎడపల్లి మండలంలోని ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మరాఠా యోధుడు ధ్ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతిని ఎడపల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, ఠాణాకలాన్ గ్రామాల్లో బీజేపీ, హిందూ వాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు హిందూ వాహిని కార్యకర్తలు, స్థానిక నాయకులు శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంగల్పాహాడ్ గ్రామంలో శివాజీ చిత్రపటంతో యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కుర్ణపల్లి గ్రామంలో బీజేపీ నాయకులు, యువకులు గ్రామ ప్రధాన కూడలిలో ఛత్రపతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అలాగే అంబం(వై), ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ నూతన విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా మేడపాటి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...హిందూ ధర్మ పరిరక్షణకు ఛత్రపతి శివాజీ పోరాటం చేసిన మరాఠా యోదుదన్నాడు.బోధన్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో 28 నూతన శివాజీ విగ్రహాలు ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ అనంతరం శివాజీ విగ్రహ స్థాపన కమిటీ సభ్యులు మెడపాటి ప్రకాష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అలాగే విగ్రహ ఏర్పాటులో సహకరించిన దాతలను సైతం సన్మానించారు. సందర్భంగా పలు గ్రామాల్లో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో హిందూ వాహిని కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు,యువకులు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బోధన్ నియోజకవర్గంలోని సాలురా మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతలకు ప్రత్యేక రైళ్లు

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బిజెపి కేంద్ర ప్రభుత్వం ములుగు జిల్లాలో జరుగుతున్నా సమ్మక్క సరళమ్మల జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వరంగల్ కు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు.. ప్రపంచంలో అతిపెద్ద గిరిజనుల జాతరగ ప్రసిద్ధి చెందిన సమ్మక్క, సరళమ్మల జాతర దేశంలోనే కుంభమేల తరువాత ఎక్కువ భక్తులు పాల్గొనే ఏకైక పండుగ అని అన్నారు. రాష్ట్ర పండుగ గుర్తింపు పొందినదని, సుమారు పది కోట్లకు పైగ భక్తులు పాల్గొంటారని, మన రాష్ట్రం నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. మొక్కిన కోరికలు తీర్చే కలియుగ దేవతలుగా ప్రసిద్ధి చెందిన వనదేవతలని, మా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో సమ్మక్క, సరళమ్మలకు కేంద్రం నుంచి మూడు కోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అలాగే తెలంగాణాలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులకు ఇబ్బంది కలుగకుండా ప్రతేక రైళ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, మన ఇందూర్ నుంచి 21 తేదీ నుండి 24 వరకు కొనసాగుతాయి అని భక్తులందరు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతేక రైళ్లు ఏర్పాటు చేసిన కేంద్ర రైల్వే మంత్రి వైష్ణవ్ కి, కేంద్ర టూరిజం శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ప్రతేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా భక్తులకు ఇబ్బంది లేకుండా వరంగల్ నుంచి జాతర వరకు బస్సు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
20-02-2024


# చెరుకు ఫ్యాక్టరీలను మూసేసిన ఘనత మీది కాదా...?

**200 చిన్నారుల ప్రాణాలను కాపాడింది అర్వింద్ ధర్మపురి**

**సేవా భావం లేని కాంగ్రెస్ పార్టీ మీద**

**బూత్ స్థాయి కార్యకర్తలకు చనిపోయినా, మంచిచెడుకు కార్యకర్తల వెంట నిలబడేది అర్వింద్ ధర్మపురి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లాలోని చెరుకు ఫ్యాక్టరీలను మూసేసిన ఘనత మీది కాదా అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అన్నారు. సోమవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి మాట్లాడుతూ.. ఈ పాంప్లెట్ వెనుక జీవన్ రెడ్డి తమ్ముడు దేవేందర్ రెడ్డి హస్తం ఉందని, జీవన్ రెడ్డి మీకు 45 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉందని ఎన్నిసార్లు ఎమ్మెల్యేగా,మంత్రిగా పని చేసినారని, ఇన్నేళ్లు అధికారంలో ఉండి వివిధ పదవులలో ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉండి రైతుల కోసం చేయని పనిని నీ కొడుకు వయసు ఉన్న ఎంపీ పని చేసి చూయించిందని అన్నారు. మామిడి రైతుల కోసం మీరేం చేసింద్రని, చెరకు రైతుల కోసం ఏం చేసిన్రని, చెరుకు ఫ్యాక్టరీలను మూసేసిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. పసుపు రైతుల కోసం ఇన్నేళ్లు మీకు, మీ పార్టీలకు చేతకానిదని ఒక్కసారి గెలవగానే నీ కొడుకు వయసు ఉన్న ఒక ఎంపీ పని చేసి చూపెట్టిండని అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 60,000 తో, 2023 ఎన్నికల్లో 20,000 తో ఓడిపోయినావని గుర్తు చేశారు. ఇంకా రెండేళ్లకు పైగా ఎమ్మెల్సీ పదవి ఉన్నదని ఇంకా ఎంపీగా నిలబడతా అంటున్నావ్ అని, నిలబడితే నిలబడు నీ పార్టీ నీ ఇష్టం కానీ ఈ చిల్లర వ్యవహారాలు చేసుడేంది అని అన్నారు. మొన్న బిజెపిలో సస్పెండ్ అయిన వాళ్ళని పట్టుకొని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేసేటోళ్ళని పట్టుకొని మొన్న దిష్టిబొమ్మ దగ్ధం చేయించి, కేసులు పెట్టనీయమని, వాళ్లకి మీ తమ్ముడు హామీ ఇచ్చుడేందని అడిగారు. నీ కొడుకు వయసు ఉన్నోడి మీద నీకు నిలబడే సోకు ఉంటే మర్యాదగా నిలబడ అన్నారు. హుందాతనం ఉంచుకో అన్నారు. ఈ ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని పెంచింది అర్వింద్ ధర్మపురి అని మీకు మింగుడు పడకపోతే అది మీ ప్రాబ్లమ్ అన్నారు. ఈ ప్రాంతంలో 200 చిన్నారుల ప్రాణాలను కాపాడింది అర్వింద్ ధర్మపురి అని గుర్తు చేశారు. సేవా భావం లేని పార్టీ మీది. బూత్ స్థాయి కార్యకర్తలకు చనిపోయినా, మంచిచెడు కార్యక్రమాలైనా కార్యకర్తలకు వెంబడ నిలబడేది అర్వింద్ ధర్మపురి అని అన్నారు. పార్టీని పార్లమెంట్ పరిధిలో బాగా పెంచేసిండని ఇక్కడ ఈజీగా గెలుస్తడని అది జీర్ణించుకోలేక, మీకు ఇంకా రాజకీయ ఆకలి చావక కొడుకు లాంటి వయసు ఉన్నోని మీద ఈ పనికిమాలిన పనులు చేయిస్తున్నవ్ జీవన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేనికయ్య జీవన్ రెడ్డి దేనికి అహంకారి..? ఇవన్నీ మంచి పనులు చేసినందుకు మీరు ఎక్కడన్నా కనబడితే మీకు వంగి ఆశీర్వాదం తీసుకుంటాడని, అందుకే అహంకారి అన్నారు. 2014లో చివరి ఎన్నికలన్నాడు, 2018లో మళ్ళీ 2023లో కూడా చివరి ఎన్నికలు అన్నడని, మధ్యలో ఎమ్మెల్సీ చేసి ఇప్పుడు మళ్ళా ఎంపీ చేస్తా అంటున్న మాట మీద నిలబడని నాయకుడు అని అన్నారు. ఈ మీడియా సమావేశంలో గద్దె భూమన్న, స్రవంతి రెడ్డి, పద్మరెడ్డి, నారాయణ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, ప్రమోద్ కుమార్, కిషన్ నాయక్, మాస్టర్ శంకర్, ఇప్పాకయల కిషోర్, సందీప్ కుమార్, నాయిడి రాజన్న, అంబదాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ కబడ్డీలో జిల్లా బాలికలకు తృతీయ స్థానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. సూర్యాపేటలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా ప్రీ క్వార్టర్ ఫైనల్స్ లో మెదక్ జట్టును ఓడించి క్వార్టర్ ఫైనల్ కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్ లో జనగామ జట్టును ఓడించి సెమీఫైనల్ కు చేరింది. సెమీ ఫైనల్ మ్యాచ్ లో మ్యాచ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టుతో తలపడింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో భద్రాద్రి జట్టు 56 పాయింట్లు సాధించగా నిజామాబాద్ జిల్లా జట్టు 44 పాయింట్లతో వెనకంజలో నిలిచి ఓటమి చవిచూసింది. దీంతో టోర్నీ నిర్వహణ కమిటీ నిర్ణయం మేరకు నిజామాబాద్ జిల్లా జట్టుకు, అదే విధంగా నల్గొండ జిల్లా జట్టుకు తృతీయ స్థానాన్ని ప్రకటించింది. జిల్లా బాలికల జట్టుకు ఎడపల్లి లో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జ్యోతి కోచ్ కం మేనేజర్ గా వ్యవహరించారు.

# ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు దినేష్, గోపి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు మాస్టర్లు ఎంపికయ్యారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లోని విద్యుత్ శాఖ ఉద్యోగులైన వాగ్మారే దినేష్, అశ్లీ గోపి వీరు ఇరువురు మాస్టర్స్ పోటీలకు ఎంపికయ్యారు. థాయిలాండ్ లో ఈనెల 20 నుంచి 25 వరకు జరిగే మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇందులో భాగంగా వివిధ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్ లలో భారత అథ్లెట్ ల బృందం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన గోపి, దినేష్ లను నిజామాబాద్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీను నాయక్, బద్దం గోపిరెడ్డి, కె.వి. కిరణ్ కుమార్, నితారెడ్డి, పల్లవి రెడ్డి, రేఖా రాణి తదితరులు వీరిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



# యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ...**

**చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కోసం భూమి పూజ..**

**గెలుపే తప్ప ఓటమి ఎరగని యోధుడు ఛత్రపతి శివాజీ...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఛత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని హిందూ ఆలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు పటేల్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో జనని యూత్ సొసైటీ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హిందూ ఆలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు పటేల్ ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మచ్చలేని వ్యక్తిత్వంలో మతసామరస్యంతో స్త్రీలను గౌరవించడం ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించిన సాహసి, సహన శీలి వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయంగా సనాతన ధర్మం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని ఆనాడు హిందువులపై అనేక అరాచకాలకు చెల్లించిపోయి అష్టదళ భారత సైన్యం వ్యవస్థాపించి అరాచకాలు సృష్టించే ముస్లిం సామ్రాజ్యములపై దాడి చేసి రాజ్యాలని కైవసం చేసుకుని హిందూ సనాతన కోటలు నిర్మించి ధర్మ పరిరక్షణ కోసం ధర్మ యుద్ధం కొనసాగించారన్నారు. ఆ కాలంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో భవాని మాత అనుగ్రహం కోసం యోగ దీక్ష బూనితే సాక్షాత్తు ఆ భవాని మాత ప్రత్యక్షమై నేను నీకు ఈ ఖడ్గం బహూకరిస్తున్నానని ఈ ఖడ్గంతో సనాతన ధర్మం విచ్చిన్నం కొరకు ఎవరైతే అరాచకాలు సృష్టిస్తారో వారిని ఈ ఖడ్గంతో శిక్షించాలని భవాని మాత వరం ఇవ్వడం జరిగిందని ఆ ఖడ్గం తోని అనేక హిందూ వ్యతిరేక శక్తులపై గేరిల్లా పోరాటం నిర్వహించి శత్రుల వెన్నులో వణుకు పుట్టించే విధంగా చత్రపతి శివాజీ యుద్ధం ప్రకటించి హిందు ధర్మాన్ని సంరక్షించే యోధుడిగా చిరస్థాయిలో నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చత్రపతి శివాజీ పేరు భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన గొప్ప పేరున్నారు. ఈ పేరు వింటేనే భరతావని పులకించిపోతుందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను నేటి యువత హిందూ ధర్మ పరిరక్షణ కోసం జనహిత కార్యక్రమాలు నిర్వహించాలని పిలు పునిచారు. శివాజీ విగ్రహం వద్ద ధ్వజస్తంభం భూమిపూజ, వీరభద్ర స్వామి ఆలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. అనంతరం ఖండ్గావ్ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కొరకు చత్రపతి యువసేన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. గ్రామ యువత పటేల్ ప్రసాద్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్దుర్కి మాజీ సర్పంచ్ నానా పటేల్, ఉమేష్ షిండే, పంచాయతీ కార్యదర్శి సునీత రెడ్డి, పిఆర్ టియు డివిజన్ ఇంచార్జ్ ఎంబెల్లి శంకర్,జనని యూత్ సొసైటీ సభ్యులు, గ్రామస్తులు,పెద్దలు పాల్గొన్నారు.

# భారత జాతిని సిద్ధం చేసిన మరాఠా యోధుడు చత్రపతి శివాజీ

**శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ కు ఘన నివాళులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత మాత ముద్దు బిడ్డ, హిందూ హృదయ సామ్రాట్ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆర్ ఆర్ చౌరస్తాలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా శివాజీ విగ్రహానికి పూలమాల వేసి, ఛత్రపతి శివాజీ జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు హిందూ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు భారత జాతిని సిద్ధం చేసిన మరాఠ యోధుడు, మన నవ భరతానికి స్ఫూర్తిప్రదాత అని, ఆ కాలంలో మన భారత దేశాన్ని పట్టి పిడిస్తున్న మొఘులు, ఔరాంగజేబు లాంటి వాళ్ళు హిందూ దేవాలయాలపై, హిందూ ఆడబిడ్డలపైన దాడులు చేస్తుంటే హిందువులను బానిసలుగా వ్యవహరిస్తున్న తరుణంలో ఈ భారత మాత సంకెళ్లు తెంచడానికి షాహాజీ, జిజియాభాయ్ దంపతులకు జన్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ అని వివరించారు. అతని 17 ఏళ్ల ప్రాయంలోనే తన యుద్ధ నీతితో గేరిల్ల సైన్యాలను తయారు చేసుకొని తురుస్కులను, మొఘులు లను తరిమికొట్టి వారి గుండెల్లో సింహ స్వప్నం లా నిద్రపోయిన యోధుడు అని గర్వంగా చెప్పారు. అతని పాలనలో కులమాత, జాతి వివక్షత లేకుండా హిందూ దేవాలయాలతో పాటు మసీదు లను కూడా కట్టించాడని, జామిందరి, పెత్తందారి, విధానాన్ని రద్దు చేసి ఇతర రాజులకు ఆదర్శంగా నిలిచాడని, అతని పట్టాభిషేకం వార్షికోత్సవాన్ని హిందూ సామ్రాట్ దినోత్సవంగ జరుపుకుంటామన్నారు. మనందరం కూడా ముఖ్యంగా యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని మనవంతుగా ఈ దేశాన్ని, మన హిందూ ధర్మాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. శివాజీ మహారాజ్ కు మన ఆడబిడ్డలే కాకుండా శత్రువుల, ఆడబిడ్డలను కూడా తల్లి లాగే చూసే గొప్ప సంస్కారం నూరి పోసిన తల్లి జిజియా భాయ్ అని గుర్తు చేశారు. అలాంటి తల్లిని ఆదర్శంగా తీసుకొని చిన్నప్పటి నుంచే పిల్లలకు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, మన హిందూ ధర్మం, దేశం కోసం పోరాటాలు చేసిన వీరుల గాదలను నూరి పోయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు బంటు వైష్ణవి రాము, సుక్క మధు, నిచ్చంగ్ కృష్ణ, బట్టు రఘువేంద్ర, భాస్కర్, ఆనంద్, పవన్ ముందడ, ఆశీష్, రాకేష్, శ్రీ పాల్ చారి, కిరణ్, హరీష్ రెడ్డి, రామడుగు భగత్, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ రూపొందించిన 2024 డైరీని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఆవిష్కరించారు. డైరీని ఆసక్తిగా పరిశీలించిన కలెక్టర్, అందులో పొందుపర్చిన అంశాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి సురేష్ కుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**శివాజీ చూపిన ధైర్య సాహసాలు, తెగువ స్ఫూర్తిదాయకం..**

**ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




మరాఠా యోధుడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం ఛత్రపతి శివాజీ యూత్ అధ్వర్యంలో దీనబంధుకాలనీలో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్దఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ ధర్మ పరిరక్షణకై చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. హిందూ సామ్రాజ్య విస్తరణకు శివాజీ చూపిన ధైర్య సాహసాలు, తెగువ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యూత్ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# జే యన్ టి యు హైదరాబాద్‌లో యుజిసి హ్యూమన్ రిచర్చ్ ఆధ్వర్యంలో 15 రోజులు రోబోటిక్ రిఫ్రెషర్ కోర్సు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జే యన్ టి యు హైదరాబాద్ యూనివర్సిటీ లో యూజీసీ మాలవ్య మిషన్ ఫర్ టీచర్ ట్రయినింగ్ సెంటర్ లో 19.02.24 నుండి 02.03.24 వరకు అంటే 15 రోజులు పాటు రిఫ్రెషర్ కోర్సు , రోబోటిక్ అన్న అంశం మీద ఉపాధ్యాయులకు ట్రయినింగ్ (యూజీసీ హ్యూమన్ రిచర్చ్ విభాగం వారు ) యూనివర్సిటీ పరిధి లో గల పలు ఇంజనీరింగ్ పాల్ టెక్నీక్ కాలేజీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు లకు ఆసక్తి గల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు రోబోటిక్ అన్న అంశం మీద శిక్షణ ను యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డి ఆన్లైన్ లో ఆరభించారు. మాలవ్య మిషన్ ఫర్ టీచర్ ట్రయినింగ్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జి ఎన్ శ్రీనివాస్ , కన్వీనర్ గా,సమన్వయకర్తలు మెకానికల్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ . నాగ శారద, అసిస్టెంట్ కాంట్రాట్ ప్రొఫెసర్ డాక్టర్ జి .రవి సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు ను ముఖ్య అతిథి గా ఆరంభిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డి రోబోటిక్ ఆవశ్య కత ను నేటి సాంకేతిక రంగాల్లో వస్తున్నా అనేక మార్పులవల్ల ఆయా రంగాల్లో రోబోటికి ప్రాధాన్యత ను వివరించారు. డైరెక్టర్ డాక్టర్ జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మనం సాంకేతిక రంగాల్లో వస్తున్నా అనేక మార్పులకు అనుగుణంగా నేడు విధ్యా రంగం లో కూడ ముఖ్యం గా సాంకేతిక విధ్యా రంగాల్లో పలు ఆవిష్కరణ ల మూలం గా పత్రి విషయం లో కూడ రోబోటిక్ ప్రాధాన్యత అవసరం పెరిగింది అన్నారు. ముఖ్యం గా టీచింగ్ రంగం లో ఉన్న ప్రతి ఉపాధ్యాయులు తమ కున్న అపార విషయపరిజ్ఞానం తో పాటు నేడు సాకేతిక రంగాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న రోబోటిక్ అంశం మీద పూర్తి అవగాహనా, విషయపరిజ్ఞానం పెంచుకోడం మే కాకాఆ రంగం లో అనుభవం గల వారి అనుభవాలు కొత్త ప్రయోగాలు ఉపయోగాలు ఆసక్తి గా నేర్చుకోని విద్యార్థులు లకు వివరించాలిసిన అతి పెద్ద భాద్యత మన మీద ఉంది అన్నారు. ఈ ప్రోగ్రాం 15 రోజులు పాటు ఆన్లైన్ లోనే జరుగుతుంది అని కన్వీనర్ డా .జి .ఎన్ .శ్రీనివాస్, మెకానికల్ విభాగం అధిపతి డా. ఈ .రామ్జీ, సమన్వయకర్తలు ప్రొఫెసర్ డాక్టర్ నాగ శారద, డా జి .రవి అసిస్టెంట్ ప్రొఫెసర్( కాంట్రాక్ట్ ) తెలియజేశారు.

# అమెరికాలో మరోసారి తుపాకుల గర్జన

**మిన్నెసోటాలో పోలీసులతో సహా ముగ్గురి కాల్చివేత**

మిన్నెసోటా,ఫిబ్రవరి19 : అమెరికాలో మరోసారి తుపా కులు గర్జించాయి. గుర్తు తెలి యని సాయుధుడొకరు జరి పిన కాల్పుల్లో ఇద్దరు పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఒకరు మృతి చెం దారు. మినియా పోలిస్ సబర్బ్ బన్స్‌విల్లెలో ఈ ఘటన చోటు చేసుకుంది. షూటర్ కూ డా చనిపోయినట్టు అనుమా ని స్తున్నారు. ఓ కుటుంబం ప్రమాదంలో చిక్కుకుందని, కుటుంబసభ్యులను దుండగుడు నిర్బంధించాడనే ఫోన్ కాల్ రావడంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ఇంట్లో 2-15 ఏళ్ల వయసున్న ఏడుగురు పిల్లలు ఉన్నారని వారు తెలిపారు. లొంగిపోవాలని అధికారులు చెబుతున్నా.. తొలుత దుండగుడే కాల్పులకు తెగబడ్డాడు. దీంతో ఇద్దరు పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఒకరు మరణించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
20-02-2024


# మండలంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా ?

**రాత్రి వేళల్లో జిల్లా సరిహద్దులు దాటుతున్న వైనం...?**

**చోద్యం చూస్తున్న సంభందిత శాఖల అధికారులు..!**

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం నుంచి పీడీఎస్ రైస్ పెద్ద ఎత్తున అక్రమ మార్గాన సరిహద్దు జిల్లాలకు తరలి పోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కులు పక్కదారి పట్టించి వ్యాపారులకు అమ్ముకుంటున్నారని దండిగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా టన్నుల కొద్ది రేషన్ బియ్యం ప్రైవేటు వ్యాపారుల గోదాంలలోకి చేరుతోంది. వ్యాపారులు రిటైల్‌లో బియ్యాన్ని అధిక ధరలకు అమ్ముకోవడంతో పాటు మిగిలిన బియ్యాన్ని రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారని. ఈ దందా గుట్టుచప్పుడు కాకుండా ఎన్నో రోజులుగా కొనసాగుతోందని మండలంలో భటంగానే చర్చించుకుంటున్నారు. పేదల బియ్యాన్ని పక్కా ప్లానింగ్‌తో రాత్రివేళల్లో జిల్లా సరి హద్దులు దాటేంచేస్తున్నారని మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ నెట్వర్క్ ను కలిగి ఉన్న ఈ ముఠాలు.. బియ్యం సేకరణ, నిల్వ, మరియూ తరలింపు పద్ధతుల్లో ఆరితేరిపోయారనే చెప్పాలి. భారీ వాహనాల్లో రాత్రి వేళల్లో రవాణా చేస్తూ లక్షలు గడిస్తున్నారని, ఒక్కో ట్రిపుల్లోనే రూ.లక్షల విలువైన బియ్యంను అక్రమంగా ఎగుమతి చేస్తుండటం గమనార్హం. సేకరించిన బియ్యాన్ని రాత్రి వేళల్లో రవాణా చేస్తు వస్తున్నారని స్థానికులు గుసగుసలాడుతూ ఉన్నారు.

**సంభందిత శాఖల అధికారుల పాత్రతోనేనా....?**

చిన్న గూడూరు మండలంలో పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం సరిహద్దులకు తరలిపోవడం వెనుక కొంత సంభందిత శాఖల అధికారుల హస్తం ఉన్నట్లు గా తెలుస్తోంది. ఉండడంతో రేషన్ బియ్యం యదేచ్ఛగా తరలిస్తున్నా. అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లా లోని కొన్ని చోట్ల పోలీసులు అడపాదడపా దాడులు నిర్వహించి అక్రమ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నప్పటికీ ఎక్కడో ఒకచోట పీడీఎస్ బియ్యం రవాణా అవుతుండటంతో స్థానిక, అధికార యంత్రాంగం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై అధికారులు స్పందించి అక్రమ వ్యాపారానికి కళ్లెం వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలల్లే అవుతుంది

**కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉంది..**

**గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే కాంట్రాక్టర్లకు బిల్లులు అందలేదు..**

**వి.జగదీశ్వర్ గౌడ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్.**

**జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం.**



టైమ్స్ ఆఫ్ వార్త – శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 2 నెలలే అవుతుందని,కొంతమంది ప్రజా ప్రతినిధులకు స్పష్టమైన అవగాహన లేక గత 4 నెలలుగా పనులు జరగడం లేదు అనడంలో ఎంత మాత్రం నిజాం ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, సోమవారం రోజు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీకి జీహెచ్ఎంసి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై ఇప్పటికే ఇంచార్జ్ మంత్రివర్యులు.దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని,శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతం అవుతున్న పార్క్ స్థలాలను కాపాడే బాధ్యత మేయర్,కమిషనర్ తీసుకోవాలని ఈ సందర్భంగా విన్నవించారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి పార్టీ ముఖ్య నేతలతో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష

**కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – శేరిలింగంపల్లి



సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ కార్యాలయం మసీదు బండ కొండాపూర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేవెళ్ల మాజీ పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి , నియోజకవర్గ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, కన్వీనర్ రాఘవేందర్ రావు,కార్యవర్గ సభ్యులు రవీంద్రరావు , సీనియర్ నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగులు గౌడ్ ,రామరాజు , నవతారెడ్డి ,బుచ్చిరెడ్డి, విజయలక్ష్మి, కుటుంబ,నియోజవర్గ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలు అతి దగ్గరలోనే ఉన్నాయి కాబట్టి భారతీయ జనతా పార్టీ తరపున నేను బరిలో ఉన్న విషయం మీ అందరికీ తెలియజేస్తూ, మీరందరూ కూడా బూత్ లెవెల్ నుండి కష్టపడి పనిచేసి నట్లయితే తప్పకుండా విజయం సాధించవచ్చు అని తెలుపుతూ మా కుటుంబ సభ్యులు నీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని కుటుంబ సభ్యులను కార్యకర్తలకు పరిచయం చేశారు. రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మొన్న జరిగిన ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కొన్ని వివిధ కారణాలవల్ల ఓటమి పాలైందని తెలుపుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి హార్డ్ వర్క్ చేస్తూ సీనియర్ లీడర్ నుండి సామాన్య కార్యకర్త వరకు ఒకరు ఒక బూతుకు ఇన్చార్జిగా వ్యవహరించి మంచి మెజార్టీ తీసుకొచ్చినట్లయితే అభ్యర్థి గెలుపుకు మంచి ఫలితాలు లభిస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర , జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెంట్ కార్పొరేటర్స్, మహిళా మోర్చా ,యువ మోర్చా, ఎస్టీ మోర్చా, దళిత మోర్చా, బీజేవైఎం నాయకులు, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**ముఖ్య అతిధిగాపాల్గొన్న గొట్టుముక్కల వెంకటేశ్వర రావు....**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం, మూసాపెట్ డివిజన్‌లోని జనతా నగర్‌లో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కూకట్పల్లి డివిజన్ పరిధిలోని దీన బందు కాలనీ లలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి అన్నప్రసాద కార్యక్రమం ముఖ్య అతిధిగా పాల్గొన్న కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జీవీఆర్ )..

## నూతన వధువుకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



మండల పరిధిలోని చింతకాని కేంద్ర సహకార బ్యాంక్ క్యాషియర్ అప్పి రెడ్డి త్రివేణి పెళ్లి సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ బ్యాంకు మేనేజర్లు రడావత్ చైతన్య, నందూరి మంజూష ,బ్యాంకు సిబ్బంది హరీష్ కుమార్, లావణ్య, నాగేశ్వరరావు, పర్వతాలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,సంఘ సేవకుడు వంకాయలపాటి సత్యనారాయణ , గ్రామ సొసైటీ కార్యదర్శి వై శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



గాజులరామారం డివిజన్ మహాదేవ్ పూర్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఛత్రపతి శివాజీ సేవ సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. శివాజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధ తంత్రాల్లోనూ శివాజీ అనుసరించే విధానం శత్రువులకు అంతుబట్టని విధంగా సాగేదని, తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన 2,000 మంది సైనికులను 10,000 మంది స్థాయికి పెంచాడని అన్నారు. సైనిక సంపత్తి ప్రాముఖ్యతను, తిరుగులేని యుద్ధ వ్యూహాలను అనుసరించడమే శివాజీ అసమాన ప్రతిభకు నిదర్శనం అని అన్నారు. పటిష్ఠమైన సైన్యంతోపాటు నిఘా వ్యవస్థను కూడా కలిగి ఉండటమే కాకుండా, అధునిక యుద్ధ తంత్రాలను ఉపయోగించారని, వీటిలో ముఖ్యమైంది గొరిల్లా దాడి అని గుర్తు చేశారు. చిన్న పిల్లల వేషధారణ ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు....

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అభివృదే ధ్యేయంగా ముందుకు సాగుతోంది

**సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం,ప్రజల వెంటే నడుస్తాం**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



చందనగర్ డివిజన్ పరిధిలోని భవనిపురం కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఉన్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపేవిధంగా కృషి చేస్తానని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన మొదటి నుంచే పరిపాలన వ్యవస్థ పూర్తిగా మార్చి ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ముందుకు సాగుతుందని తెలిపారు..చందనగర్ డివిజన్ పరిధిలోని భవనిపురం కాలనీలో పర్యటించి స్థానికంగా ఉన్న నాల అండర్ గ్రౌండ్ డ్రైనేజ సమస్యలను పరిశీలించారు అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్దినేటర్ రఘునందన్ రెడ్డి,సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్, సునీత రెడ్డి,నల్ల సంజీవ రెడ్డి,వీరేందర్ గౌడ్,కాలనీ అధ్యక్షులు సుందర్,గౌస్,కృష్ణ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,పర్వత రెడ్డి,ప్రేమ్ కుమార్,కిరణ్ బాబు,కృష్ణంరాజు,రంగయ్య,వీరా రెడ్డి,రాఘవులు,ఈశ్వర్ రెడ్డి,హేమాద్రి కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.

**మరాఠా సామ్రాజ్య మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్..ఏక్ నాథ్ దున్గే**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరుడు యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ దినబంధు కాలనీలోని చౌరస్తా వద్ద సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గొందళి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దున్గే, మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ పాటిల్, శివరాజ్,బజరంగ్,పవన్,పండరి, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త – శేరిలింగంపల్లి

సోమవారం రోజు విశ్వ హిందు పరిషత్ , భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించే చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా మియాపూర్ శివాలయం నుండి లింగంపల్లి తుల్జా భవాని ఆలయం వరకు వైభవోపేతంగా జై శివాజీ, జై భవాని అంటూ సాగే బైక్ ర్యాలీ మరియు శోభాయాత్రను అతిరథ మహారథులతో కలిసి ప్రారంభించి వేలాదిగా తరలివచ్చిన అశేష జనవాహిని తో ,హిందూ బంధువులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ ర్యాలీని విజయవంతం చేయడానికి వచ్చిన వీర శివాజీలందరికీ ధన్యవాదాలు తెలిపారు.తల్లి జిజియా భాయి తర్ఫీదునిచ్చిన తీర్చిదిద్దిన వీరుడు ,దేశానికి ధర్మానికి హాని జరిగినప్పుడు శత్రువులు దాడి జరిపినప్పుడు రాజ తంత్రం నేర్పిన ధీరుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఎత్తిన కాషాయపు జెండా నే మన లక్ష్యం కావాలనీ, భవిష్యత్ బాగుండాలంటే, ఈ రాష్ట్రంలో తలెత్తుకు తిరగాలంటే మన చేతిలో కాషాయం జెండా ఉండాల్సిందేనని మనకు రక్షణ శివాజీ ఎత్తిన కాషాయమేన్నన్నారు.ఈ దేశం మీద వలసవాదులను తరిమికొట్టి ఈ మట్టి బిడ్డల్ని కాపాడటానికి శివాజీ రక్తం చిందిస్తే 400 యేండ్లు అయినా మనం ఆయన విగ్రహాలు పెట్టుకుని స్ఫూర్తి పొందుతున్నామన్నారు. మనమంతా ఒక్కో నీటి బొట్టులా వీర్ శివాజీ కన్న వారసులుగా ఈ నేలను కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు , విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్దళ్ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

టైమ్స్ ఆఫ్ వార్త – జాజిరెడ్డిగూడెం



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అన్నారు. కుంచమర్తి గ్రామానికి చెందిన మహంకాళి వెంకన్న కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ రూ.2 లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబీకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి,డాక్టర్ ప్రశాంత్,వినయ్,తదితరులు పాల్గొన్నారు.



జడ్.పి.హెచ్.ఎస్ జాజిరెడ్డిగూడెంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
20-02-2024
6

## బాల్య మిత్రుడికి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి బాల్య స్నేహితులు


టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



మద్దిరాల మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో బడిలో కలిసి తనతో చదువుకుని ఏండ్లు గడిచినా తమ మిత్రున్ని మరచిపోలేదు.చిననాటి స్నేహితుడు ఆకస్మికంగా చనిపోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. బాల్యమిత్రుని కుటుంబాన్ని ఓదార్చి అండగా నిలిచి స్నేహానికి ఉన్న అర్థం చెప్పారు. ఆ స్నేహితులు. వివరాల కొండగడుపుల ఉపేందర్ హైదరాబాదులో పెయింటర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల గుండెపోటుకు గురై ఆకస్మికంగా మరణించాడు.చిన్న వయసులో తండ్రిని కోల్పోయిన ఇద్దరు పిల్లలు, అతని భార్య దిక్కుతోచని స్థితిలో ఉండగా.. మేమున్నామని ముందుకు వచ్చారు ఉపేందర్ బాల్య స్నేహితులు.తమ మిత్రుని నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ₹18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైదరాబాదులో మేము జీవనోపాధి కోసం పనిచేస్తున్న క్రమంలో మాకు ఏ ఆపద వచ్చిన ఆర్థికంగా ఆదుకొని మాకు అండగా నిలిచారన్నారు.అలాంటిది నేడు ఉపేందర్ మా మధ్య లేకపోవడం ఆ కుటుంబంతోపాటు మాకు ఎంతో తీరని లోటు అని అన్నారు.తమలో ఒకరైన ఉపేందర్ కుటుంబానికి సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.అతనితో గడిపిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మిత్రులు వెంపటి ఉపేందర్, శ్రీనివాస్, రాములు, యాకయ్య, సిద్దయ్య, వెంకన్న, సైదులు, అశోక్, నవీన్, మహేందర్, దిలీప్, మురళి, ముత్తయ్య తదితరులున్నారు.

## సైబర్ నేరాలు,షీ టీమ్స్‌పై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



మండల పరిధిలోని అర్వపల్లి స్థానిక కస్తూరి బా గాంధీ పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలు,షీ టీమ్స్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేంద్ర నాథ్ మాట్లాడుతూ... మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా,ఓటిపి ఫ్రాడ్స్,సైబర్ నేరాల గురించి,టోల్ ఫ్రీ నెంబర్ 1930,సెల్ ఫోన్ వలన కలిగే అనర్ధాలు,విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ శిరిన్,షీ టీమ్ కానిస్టేబుల్ శివరామ్,సిబ్బంది సతీష్,పోలీస్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య,చారి,నాగార్జున విద్యార్థులు ఉన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చామల కిరణ్ కుమార్ రెడ్డి

లక్ష రూపాయలు విరాళం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



మండలం పరిధిలోని అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు త్వరలో జరగనున్న సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవాల కోసం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఉత్సవాల నిర్వహణ కోసం పూర్తి సహకారం ఉంటుందని,ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు.ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానందా చార్యులు, తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, దేవస్థానం చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు మోరపాక సత్యం,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చెడ మహేందర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసీర్ గౌడ్, దేవస్థానం డైరెక్టర్ కనుకు రేణుక, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరబోయిన మహారాజ్, బింగి శ్రీకాంత్, రాగి అనిల్,మామిడి రాజు,బాసాని శంకర్ పలువురు పాల్గొన్నారు.

## మహా పడిపూజలో పాల్గొన్న ఆరాధ్య ఫౌండేషన్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - శాలిగౌరారం(జాజిరెడ్డిగూడెం)



శాలిగౌరారం మండల కేంద్రంలో సోమవారం శివుని మాల ధరించిన స్వాములు మహా పడిపూజ, యజ్ఞ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆరాధ్య ఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి,జాజిరెడ్డిగూడెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల యూత్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గనగాని నరసింహా గౌడ్,మండల కార్యదర్శి శిగ రవికుమార్, పర్వతగిరి వెంకటాచారి,గిరగాని వీరేంద్ర గౌడ్,శాలిగౌరారం మండల అధ్యక్షులు గుండ దుర్గయ్య, కల్లేపల్లి చంద్రయ్య పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

## పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. జాబితాలో మార్పులు, చేర్పులు, పేర్ల తొలగింపులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో సీ.ఈ.ఓ సమీక్ష జరిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను రోజువారీగా పరిశీలిస్తూ, తక్షణమే పరిష్కరించేలా పర్యవేక్షణ జరపాలని చెప్పారు. వాటిని ఆన్లైన్ లో అప్ లోడ్ చేయించాలన్నారు. కొత్తగా నమోదైన ఓటర్లకు నిర్దిష్ట గడువులోపు గుర్తింపు కార్డులు చేరేలా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలన్నారు, ఈ ఓటరు ఐ.డీని హెల్ప్ లైన్ యాప్ ద్వారా కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చుననే విషయాన్ని ఓటర్లకు తెలియజేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఈఓ సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జాగ్రత్తగా గుర్తించాలని, వయో వృద్ధులు, సెక్స్ వర్కర్లు, దివ్యాంగులైన ఓటర్లను గుర్తించేందుకు వారు పోలింగ్ లో పాల్గొనేలా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే జరిపించాలన్నారు. ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా ప్రత్యేక దృష్టిని సాధించాలన్నారు. అన్ని కళాశాలలలో స్పెషల్ క్యాంపైన్ చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులను నిర్వహించాలని కోరారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎం.సి.ఎం.సి కమిటీ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్ కోసం అవసరమైన బ్యాలెట్ పత్రాల ముద్రణ తదితర వాటిని చక్కబెట్టుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి చేపడుతున్న చర్యలకు సంబంధించి ఎప్పటికప్పుడు తమకు నివేదికలు పంపించాలన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. వీ.సీ ముగిసిన అనంతరం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ.ఆర్.ఓ లతో సమీక్ష జరిపారు. స్వీప్ కార్యక్రమాలు కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా 18 - 19 సంవత్సరాల వారు ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. డిగ్రీ కళాశాలలో అర్హత గల విద్యార్థులను నమోదు ఓటర్లుగా చేయించాలని సూచించారు. 2024 ఏప్రిల్ 01 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారి నుండి సైతం దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గుర్తించే క్రమంలో అదనపు సిబ్బంది సైతం అందుబాటులో ఉండేలా (రిజర్వ్) చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా 10 శాతం మేర అదనంగా సెక్టోరల్ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిశీలనను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మృతి చెందిన ఓటర్ల పేర్ల తొలగింపు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి, మరణ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన మీదటే ఓటరు జాబితా నుండి పేరు తొలగించాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, కామారెడ్డి ఆర్ డి ఓ రంగనాథ్, సహాయ ఈ.ఆర్.ఓలు, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, రవీందర్ పాల్గొన్నారు.

## బిజెపి మతోన్మాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పల



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదం ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజులు అన్నారు. ఆదివారం పాలకుర్తి మండలం, గూడూరు గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ జ్యోతి (సంఘం) సోమయ్య సంస్మరణ సభ నిర్వహించారు. సంస్మరణ సభకు సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు (సిపిఎం) లో జ్యోతి సోమయ్య రైతాంగం కార్మికులు అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నాయకులని, రాజకీయాల్లో వివిధ మార్పులు వచ్చిన నచ్చిన సిద్ధాంతం కోసం వారు మరణించేంతవరకు పని చేసిన వ్యక్తి అని,ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల జీవితాల్లో మార్పు కోసం సోమయ్య పని చేశారని,వారి పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని,ఈ సందర్భంగా వారి కుటుంబానికి సిపిఎం పార్టీ నుండి సానుభూతిని తెలిపి భూమికోసం భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నేతృత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధపోరాట కాలం నుండి నేటి వరకు గ్రామాల్లో ప్రజలు పడుతున్న అనేక సమస్యల పైన స్పందించి పోరాడే పార్టీ సిపిఎం మనీ, రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన గడ్డ పాలకుర్తి ప్రాంతమని,భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఎర్రజెండాకు దక్కిందని, కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నల్లధనం బయటికి తీసి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామన్న మాటలు నీటి మూట లాగానే మిగిలాయని,ధరల పెరుగుదలను అరికట్టాలని, ఆహార వస్తువుల నిత్యవసర సరుకుల ధరలపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని, ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమంపై దౌర్జన్యం ఆపాలని,కేంద్ర బిజెపి కార్పొరేట్,మతోన్మాద విధానాలపై ప్రజలు తిరగబడతారని,బిజెపి ప్రజా అనుకూల విధానాలు అనుసరించాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాలని లేనియెడల ప్రజలు సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, ఎండి షబానా, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జ్యోతి ఉపేందర్, బెల్లి సంపత్,గుండెబోయిన రాజు, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, ముక్కెర రాజు, పనికిరా రాజు, పనికిరా భాస్కర్, ఎల్లయ్య ,తోటరాజు, వారి కుటుంబ సభ్యులు జ్యోతి సోమలక్ష్మి, రవి, రజిత, రేణుక, తోటకూరి శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుమలనాథ స్వామీ వారి ఆలయ హుండీ లెక్కింపు

చెప్పేట ముత్యం రెడ్డి, ఆలయ చైర్మన్ రాంరెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కిపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట మండల మండలంలోని చల్మెడ గ్రామంలో తిరుమల బండపై వెలిసిన శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభోవంగా ఈ నెల 15 తేదీ నుండి 18 తేదీ వరకు గత మూడు రోజులు భక్తులతో గురువారం శాంతి పాఠాం, రాకచ బంధానం, అంకురార్పణం తీర్థం ప్రసాదా గోష్టి జరిపారు. శుక్రవారం నాడు స్వామి వారికీ మూలమూర్తుల అభిషేకం, కల్యాణహెూమం, బండ్లు తిరుగుట కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం బాలబోగం, నిత్యహెూమం, అభిషేకం, రాథోచవం, గుండభిషేకం జరిపి శ్రీ తిరుమలనాథ స్వామీ నీ గుళ్లో ప్రతిష్టించి ఎప్పటిలాగే అలంకరించారు. సోమవారం స్వామీ వారి మూడు రోజుల నుండి ఆలయంలో భక్తులు స్వామీ వారికీ సమర్పించిన హుండీ ఆదాయాన్ని ఆలయ కమిటి సభ్యులు చెప్పేట ముత్యం రెడ్డి, ఆలయ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి, తుమ్మల రమేష్, రాంచంద్రం, కాకి రాజయ్య, ఎల్లగౌడ్, బ్రాహ్మచారి, సంగేపు నారాయణ, ఈ ఓ మోహనరెడ్డి సమక్షంలో హుండీ లెక్కించారు. స్వామి వారికి మూడు రోజుల్లో 1,48,712 /- రూపాయల ఆదాయం వచ్చిందని కమిటీ సభ్యులు తెలిపారు.

## నర్సంపల్లిలో శ్రీ చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నార్సింగి మెదక్



మెదక్ జిల్లా నార్సింగి మండలం నర్సంపల్లి గ్రామంలో యువజన సభ్యులు కొత్తగా నిర్మించిన శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా విగ్రహాన్ని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ మత పరిరక్షణ కోసం పరితపించిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

## దొంగలోస్తున్నారు జాగ్రత్త..

అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త- బిక్కనూర్



గత నెల రోజులుగా సిద్దిపేట, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లో అర్ధరాత్రి గ్రామ శివారు లో తాళాలు వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా చేసుకొని దొంగలు దొంగతనాలకు పాల్పడుతు న్నారు. దొంగలు ఉదయం పూట రెక్కీ నిర్వహిస్తూ ద్విచక్ర వాహనంపై పూసలు, కుర్చీలు, ప్లాస్టిక్ డబ్బాలు వంటివి అమ్మే వ్యక్తిగా తిరుగుతూ రాత్రిపూట దొంగతనాలు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 25 కేసులు జిల్లాల్లో నమోదు అయ్యాయి. భిక్కనూర్ మండలం లోని ఒక గ్రామంలో కూడా 4 రోజుల క్రితం జర్గినది. సరిహద్దు గృహాలు కలిగిన వారు జాగ్రత్తగా ఉండాలి, ఏదైనా అనుమానాస్పదంగ అనిపిస్తే వెంటనే 100 కి గాని 8712686154 కి గాని సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

## డిఎస్పికి శుభాకాంక్షలు తెలియజేసిన జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

సూర్యాపేట నూతన డిఎస్పిగా బాధ్యతలను స్వీకరించిన జి రవి ని జాజిరెడ్డిగూడెం మండల జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జడ్పిటిసి పుష్ప గుచ్చమును అందజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పెద్ది కృష్ణమూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పల



దేవరుప్పుల మండలం, సింగరాజుపల్లి గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి జోగు అనిల్ నానమ్మ జోగు మల్లమ్మ అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో సింగరాజు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్ల యాదగిరి,ఓట్ల శివారెడ్డి, జాటోత్ చంద్రయ్, తాళ్లపల్లి వేణు, జోగు సోమరాజు, అటికం నరసయ్య,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణ చేయలేదు

### సంఘ సభ్యులపై ఆరోపణ చేయడం సరికాదు

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



కుల బహిష్కరణ చేయలేదని, మాపై అసత్య ఆరోపణలు మానుకోవాలని బిబిపేట జామా మస్జిద్ ప్రక్కన ఉన్నటువంటి పురాతన ఖబ్రస్తాన్, దర్గాను సయ్యద్ తాలే అలీ షాఖాద్రి అలియాస్ కాలేద్ ధ్వంసం చేయడం జరిగింది. అట్టి విషయంలో జామా మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ రషీద్ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. అందుకు తను హైదరాబాద్ ఇంటిదగ్గర వారి సతీమణి ఆరోగ్యం బాగాలేదని వచ్చిన తర్వాత మాట్లాడదామని మాకు తెలిపారు. రెండు రోజుల తర్వాత లాయర్ ద్వారా జామ మసీద్ కమిటీ వారికి నోటీసు పంపించారు. కొన్ని రోజులకు బీబీపేట పోలీస్ స్టేషన్లో కమిటీలో ఉన్న కొంతమంది పై ఫిర్యాదు ఇచ్చారు. మేము సమస్యపై స్పందించి చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. మిమ్మల్ని మీ కమిటీ సభ్యులను ముప్పు తిప్పలు పెడతానని పోలీస్ స్టేషన్లో చెప్పారు. మేము ఆయనపై ఎటువంటి ఫిర్యాదు, ఏలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ ఆయన బిబిపేట జామా మజీద్ కమిటీ సభ్యులకు నోటీసులు అందజేశారు. బిబిపేట పోలీస్ స్టేషన్లో, జిల్లా ఎస్పీకి, డిఎస్పీ కి, సిఐ కి మాపై ఫిర్యాదు చేసారు. అలాగే జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవో కు మాపై ఫిర్యాదు చేస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇన్ని ఫిర్యాదులు చేస్తున్న ఆయనపై కమిటీ మా సోదరుడిగా భావించి అతనిపై ఎటువంటి చర్య కూడా తీసుకోలేదు. వారు ఏదైతే స్థలం పై ఆరోపణ చేస్తున్నారో వారి తండ్రి అయినటువంటి సయ్యద్ తాహేర్ అలీ, రాజన్ బికి అమ్మిన పత్రాలు ఉన్నాయి. పత్రాలను అధికారులకు చూయించడం జరిగింది. బిబిపేటలో పూర్వం నుంచి ముస్లింలు స్నేహపూర్వక వాతావరణంలో అందరితో కలిసి మెలిసి ఉండడం వల్ల ఓర్వలేని సయ్యద్ తాలే అలీ షాఖద్రి అలియాస్ కాలేద్ సుఖ సంతోషాలతో ఉన్న ముస్లిం సోదరులను నేడు ఒక అబద్ధపు అబాండం వేసి ఊర్లో అశాంతిని రేకిస్తున్నాడు. ఇప్పటికైనా గ్రామ ప్రజలు అధికారులు ఈ కబ్జాకోరు మాటలు నమ్మవద్దని బిబిపేట జామా మజీద్ కమిటీ ముస్లిం సోదరులు కోరుతున్నారు.

## ప్రమాదాలకు కారణమైన మెదక్ రహదారులు

### మెదక్ జిల్లా సీఐటీయూ సభ్యులు

టైమ్స్ అఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లాలో ప్రజలకు ప్రమాదకరంగా తయారైన, రోడ్డులను మరమ్మతులు చెయ్యాలని సోమవారం జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో ప్రజావాణిలో పిర్యాదు చేసినట్టు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం తెలిపారు. సిపిఎం కార్యాలయంలో నేడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని వారు కోరారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

### మండలంలోని వివిధ గ్రామంలో విగ్రహ ఊరేగింపు ర్యాలీ





టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని యువజన సంఘ సభ్యులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించి, డి జె చప్పుళ్లతో, పాటలతో కాషాయం జండాలతో ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ యువకులకు ధైర్యానికి దైర్యసాహసాలకు మారుపేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్మెడ మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, యూత్ సభ్యులు, ప్రజల సమక్షంలో శివాజీ యొక్క గొప్ప తనాన్ని వివరించారు. ఛత్ర పతి శివాజీ మహారాజ్ జయంతిని శివాజీ మహారాజ్ ధైర్యము స్ఫూర్తిదాయకమైన పనులను గౌరవించటానికి జయంతి జరుపుకుంటామన్నారు. శివాజీ తల్లి జీజీజాబాయి, గురువు దాదాజీ కొండదేవ అతని పాత్రను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. వారు అతనికి చిన్నప్పటి నుండి ధైర్యం, నిజాయితీ వంటి విలువలను నేర్పించారు. శివాజీ పెరుగుతున్న కొద్దీ, అతను గొప్ప సైనిక నైపుణ్యాలను తెలివైన వ్యూహాలను చూపించాడు. అతను తన ప్రజలను అణచి వేస్తున్న మొఘల్, ఆదిల్ షాహీ పాలకులకు వ్యతిరేకంగా పోరాడాడు. ఆయన ధైర్యం, నాయకత్వం ఆయనను ప్రజల్లో హీరోగా నిలబెట్టాయి. అతని జ్ఞాపకార్థం చరిత్రపై అతని ప్రభావాన్ని గుర్తించడానికి శివాజీ జన్మదినాన్ని జరుపుకోవాలనే ఆలోచన వచ్చింది. కాలక్రమేణ, ఇది జాతీయ వేడుకగా మారింది. ప్రతి ఒక్కరికీ ధైర్యం, దృఢత్వం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. శివాజీ మహారాజ్ జయంతిని 1870లో మహాత్మా ఫూలే ప్రారంభించారు. ఈ సంప్రదాయానికి నాందిగా పూణేలో మొదటి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని జరుపుకున్నారు. తదనంతరం, ఈ ఆచారాన్ని ముందుకు తీసుకెళ్లడంలో బాలగంగాధర తిలక్ కీలక పాత్ర పోషించారు. తిలక్, శివాజీ మహారాజ్ యొక్క రచనలు సద్గుణాలను నొక్కిచెప్పడం ద్వారా, ప్రజల దృష్టిని గణనీయంగా ప్రభావితం చేసారు. ప్రజల దృష్టిలో అతని ప్రతిష్టను పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒకరికి ధన్యవాదములు తెలిపారు.

## ప్రాచీన కట్టడాలను పరి రక్షించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



మన చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించే విధంగా నిర్మించిన ప్రాచీన కట్టడాలు, నిర్మాణాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించవలసిన భాద్యత, ఆవశ్యకత మనపై ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలో పురాతన బావిని దాని చుట్టు ప్రక్కల ప్రాంగణాన్ని పరిశీలించి, బావి పునరుద్దరణకు చర్యలు తీసుకోవడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుటకు కృషిచేస్తామని అన్నారు. ఇటీవలే బిక్కనూరులోని సిద్ధిరామేశ్వర ఆలయంలో కోనేరును దాతల సహకారంతో పునరుద్దరించామని, అదేవిధంగా లింగంపేట మండల కేంద్రంలోని నాగన్న బావి పునరుద్ధరణ పనులు చేపట్టామని, పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా బావిలో పేరుకుపోయిన చెత్తను, మట్టిని తొలగించామన్నారు. పూర్వకాలంలో ఎంతో ముందు చూపుతో మోట బావులు, మెట్ల బావులు చెక్కు చెదరని విధంగా నిర్మించారని, అన్నారు. వాటిని పునరుద్ధరిస్తే జల కళ సంతరించుకోవడంతో పాటు, పర్యాటక ప్రాంతంగా విలసిల్లుతుందన్నారు. ఈ సందర్భంగా రామాలయం భూమిని సర్వే చేయవలసినదిగా, గిర్దావరుకు, బావి శుభ్రతకు చర్యలు తీసుకోవలసినదిగా మునిసిపల్ మేనేజర్ వాసంతికి సూచించారు.

## చత్రపతి శివాజీ ఆలోచన విధానాన్ని కొనసాగిద్దాం

### కులం మతం లేని సమ సమాజాన్ని నిర్మిద్దాం

### బి వి ఎం రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు లేని సమసమాజ నిర్మాణానికి చత్రపతి శివాజీ మహారాజ్ కృషి చేశారన్నారు. తన రాజ్యంలో కులం, మతం భేదం లేకుండా అందరూ సమానులే అని స్వేచ్ఛ సమానత్వగా జీవించారన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ శూద్రుడు అనే కారణంతో తన పట్టాభిషేకానికి ఆదిపత్య కులాలు అడ్డుకోవడంతో తను భారీ మూల్యాన్ని చెల్లించి రాజుగా పట్టాభిషేకం చేశారన్నారు. కానీ ఏనాడు అధైర్య పడకుండా తన రాజ్యంలో ప్రజలకు సమస్యలు రాకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా పరిపాలన చేశారు. శివాజీ స్ఫూర్తితో కులం, మతం లేని సమసమాజ నిర్మాణాన్ని నిర్మించుకుందామని అన్నారు. నేడు మనువాదులు శివాజీ చరిత్రను అనుకూలంగా మార్చుకుంటున్నారని అన్నారు. భారతదేశంలో కుల వ్యవస్థకు మనువాద బ్రాహ్మణీయ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని అధ్యయనం చేస్తూ, సమాజం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలపై ప్రతి విద్యార్థి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అందే విధంగా శివాజీ స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుల్లెట్, యశ్వంత్, జిల్లా నాయకులు అజయ్, శ్రవణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 65 ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి 10 వినతులు రాగ, రెవెన్యూ శాఖకు సంబంధించి 27, పోలిసు, పంచాయత్ రాజ్ శాఖకు సంబంధించి 5 ఫిర్యాదులు, ఉపాధి శాఖకు సంబంచించి 6 వినతులు వచ్చాయి. అదేవిధంగా మునిసిపాలిటీ, ఆర్టీసీ, డిఆర్ డిఓ విభాగాలకు సంబంచిని రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, లీడ్ బ్యాంక్, జిల్లా పరిషద్, గిరిజన సంక్షామానికి సంబంచిని ఒక్కొక్క వినతులు వచాయని, వాటిని సంబంధిత శాఖలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకోర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన వినతులుపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, తీసుకున్న చర్యలపై ఫిర్యాదీదారులకు సమాచారమిస్తూ ప్రజావాణి వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ చందర్, డిఆర్ డిఓ పద్మజ రాణి, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్, వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

### రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



దోమకొండ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 79 మంది విద్యార్థినులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ చేతులమీదుగా విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు వుంటుందన్నారు. భయం విడనాడి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే సాధన అవసరమన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి పరీక్షలు మొదటి మెట్టని, పదవ తరగతి ఒక మలుపు లాంటిదని శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. అటు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రెడ్ క్రాస్ డివిజన్ ఎంసీ మేంబర్ దాత కంది వినోద్ కుమార్ సహకారంతో వీటిని అందజేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ శివరాం మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దాత సహాకారంతో మా విద్యార్థినులకు పరీక్షా అట్టలు అందించినందుకు పాఠశాల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరాం, డివిజన్ వైస్ చైర్మన్ పున్న లక్ష్మణ్, వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, డివిజన్ ఎంసీ మెంబర్ వినోద్ కుమార్, ఉపాధ్యాయురాళ్లు స్వాతి, రజిత, అలేఖ్య, మండల ఎంసీ మెంబర్లు పాలకుర్తి శేఖర్, సాప శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎవ్వరికి బయపడాల్సిన అవసరం లేదు

### ప్రత్యేక అధికారులకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సూచన

టైమ్స్ అఫ్ వార్త - మెదక్




మెదక్ జిల్లా పాపన్న పేట మండలంలో ఎంపీపీ చెందనా రెడ్డి అధ్యక్షతనలో మండల సర్వ సభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు ఎవ్వరికి భయపడే అవసరం లేదని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికీ ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా సమస్యలపై అధ్యాయనం చేసి దశల వారీగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
20-02-2024


## రేణుకా మాత విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో గల బూరుగుపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుకా మాత ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా నిర్మించిన రేణుకా మాత ఆలయంలో ఎమ్మెల్సీ చేత వేద పండితులు, గౌడ సంఘం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కృప ప్రజలపై ఎప్పుడూ ఉండాలని ప్రజలను ఎప్పుడూ ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్న గౌడ్, ఎంపీటీసీ చిట్యాల శ్రీనివాస్, స్థానిక గౌడ సంఘ నాయకులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి




కామారెడ్డి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల, ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత 5 నెలలుగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరిస్తామని చెప్పి, ఎన్నికల్లో ప్రకటించిన మ్యానిఫెస్టోను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పెండింగ్ బిల్లులు తదితర న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సరస్వతి, కిరణ్, ఉలుబాయ్, షబ్బీర్, సాయిలు, మునిర్, నర్సుబాయ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం జిల్లా జాయింట్ సెక్రెటరీ గా సంకి రతన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



సమాచార హక్కు చట్టం కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ గా ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన సంకి రతన్ కుమార్ నియామకం అయ్యారు. కామారెడ్డి జిల్లా కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రాష్ట్ర డైరెక్టట్ యం.ఎ సలీమ్ సోమవారం సంకి రతన్ కుమార్ కు నియామక పత్రం అందజేశారు. అనంతరం రతన్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను, నా బాధ్యతగా సక్రమంగా నిర్వహిస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తామని, అవినీతి ఎక్కడ ఉంటే అక్కడ సమాచార హక్కు చట్టం ఉంటుందని ప్రజలకు తెలిసే విధంగా పనిచేస్తానాని అన్నారు. సమాచార హక్కు చట్టం కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ గా నియమించిన రాష్ట్ర డైరెక్టర్ యం.ఎ సలీమ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపన

### పనులను ప్రారంభించిన అధికారులు, చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

మధిర శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కచొరవతో ఎన్ఆర్ ఈ జి ఎస్ నిధులు తో 7లక్షలు రూపాయలు బడ్జెట్ నిధులుతో జగన్నాధపురంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలోఎంపీపీ కోపూరి పూర్ణయ్య,ఎంపీవో రవీంద్ర ప్రసాద్, జగన్నాధపురం స్పెషల్ ఆఫీసర్ సంపత్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు , యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, తిరుపతి అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఆలువూరి వెంకటేశ్వర్లు,గ్రామ సెక్రెటరీ వినోద్, తోటకూరి అప్పారావు, తోటకూరి గోవిందరావు,తాళ్లూరి వెంకయ్య, మండేపూడి కిషన్ రావు , ఎస్సీ సెల్ మండల కార్యదర్శి గంటెల కిరణ్, ముల్లంగి కోటయ్య, కాశీమల లక్ష్మణ్, పొదిల నాగేశ్వరరావు,కొత్తపెల్లి రామకోటి గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి:




సింగరేణి, పరిసర ప్రాంతాల లోని విద్యార్థులు, యువకులు అందరూ సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ లు కోరారు. ఏరియాలోని సింటమ్స్ లో సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ప్రపంచస్థాయి క్వాలిటీని కలిగి ఉందని తెలిపారు. సింగరేణిలో మొట్టమొదటిసారిగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏరియాలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడు తూ సింగరేణి చరిత్రలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించడం మొట్టమొదటిసారి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ అండ్ పా ఎన్వికె శ్రీనివాస్, ఏఐటియుసి యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టియుసి యూనియన్ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, సిఎంఓఏఐ ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు, రాష్ట్ర ఆర్డిఎస్డిఈ జాయింట్ డైరెక్టర్ విద్యానంద్, యూనియన్ నాయకులు, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో పర్యావరణాన్ని పరిరక్షించండి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:




అతి పెద్ద గిరిజన జాతరైన సమ్మక్క సారలమ్మ జాతరలో పర్యావరణాన్ని నష్టం వాటిల్లకుండా ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు సూచించారు.

ఈ అంశంపై సోమవారం పాఠశాలలో మోడల్ జడ్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, పాలక, ప్రతిపక్షం పక్షాలుగా వ్యవహరించి, ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి మాట్లాడుతూ, జాతరలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు విద్యార్థులు అవగాహన కల్పించడంతోపాటు వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## ఎన్టీఆర్ కి భారతరత్న ప్రకటించాలి

### సరిపూడి వెంకటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

స్వర్గీయ నందమూరి తారకరామారావు కి భారతరత్న ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం ఎదుట కేతినేని హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పోస్ట్ కార్డు ద్వారా రాష్ట్రపతి భవన్ కి పంపించే కార్యక్రమంలో పాల్గొనరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పటేల్ పట్వాని వ్యవస్థను రద్దుచేసి సామాన్యులకు సైతం భూమిపై హక్కును కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందించి ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదించిన నాయకుడు ఎన్టీఆర్ గని ఆయనకు భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కేతినేని హరీష్ చంద్ర, శంకర్, నాగండ్ల లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

హిందువుల ఆరాధ్య దైవం హిందూ కాషాయ వీరులకు స్ఫూర్తి 16 సంవత్సరాల వయసులోనే కోటను జయించిన వీరుడు , దాదాపుగా 300 పైచిలుకు యుద్దాలను జయించిన మరాఠా ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో చింతకాని మండల బిజెపి యువమోర్చ అధ్యక్షుడు కొండా గోపి చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ నేటి యువత చత్రపతి శివాజీ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చ ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి గోపి, జొన్నలగడ్డ రామారావు, దేశబోయిన శీను, గండు శివరామకృష్ణ ,గుమ్మడి నవీన్, ఆనంద్ శివ, గోపి, మహేష్, తదితర యువకులు పాల్గొన్నారు.

## నీ గానమే నా ప్రాణం" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఈ నెల 26 న ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో జరిగే "నీ గానమే నా ప్రాణం" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అల్లిక రామకృష్ణ, కట్టా నరసింహారావు లు పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా నాగులవంచ బస్ స్టాండ్ సెంటర్ లో బ్రోచర్ ను ఆవిష్కరించారు. 26 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమాలు కలవని,ఈ కార్యక్రమంలో మండలం లో వున్నటువంటి అయ్యప్ప భక్తులు,సేవా సమితి సభ్యులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ.రామారావు,వెంకటేశ్వర్లు, కందిమళ్ళ.మహేష్,బైరు.శ్రీరాములు, బాహాటం. నాగ సురేష్ రాజు, గోనె.సాయికుమార్,నవీన్, భహాటం.ఫణిరాజు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## మేడారం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

### ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సమ్మక్క సారలమ్మ జాతర స్పెషల్ బస్సులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జాతర తొలి బస్సును జెండా ఊపి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం పట్టణం నుండి 55 స్పెషల్ బస్సులను టిఎస్ఆర్టిసి నడిపిస్తుందని, ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో కోలాటంతో అలరించిన పట్టణ మహిళలు



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

తిరుపతిలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి సన్నిధిలో రథసప్తమి వేడుకల్లో పట్టణంలోని వెంకటేశ్వర దేవస్థానానికి చెందిన మహిళ కార్యకర్తలు కోలాటంతో అలరించారు. పట్టణానికి చెందిన బాల గణపతి కోలాటం టీం మహిళలు దాస ప్రాజెక్ట్ వాసు మాస్టర్ ఆధ్వర్యంలో టీం లీడర్ వల్లాల భాగ్యలక్ష్మి తన బృందంతో కలిసి తిరుపతిలో రథసప్తమి వేడుకల్లో కోలాటం ప్రదర్శించారు. తమకి ఈ అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు మంజుభాషిని, కనకం లావణ్య, ఎనగందుల విజయ, కొండిల్ల లావణ్య, పిల్లి స్రవంతి, బచ్చలి సరోజ, డి శ్రీదేవి, జె పద్మ, బి మల్లేశ్వరి, గంప శ్రీదేవి, వి లలిత, ఈ సృజన, ఏ పద్మ, మాధవి, సరిత, రాధిక,కవిత, రమా, భారతి, భవాని, గీత తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
20-02-2024


# యువ నేత గడ్డం వంశీకృష్ణ ఆలోచనతోనే క్రికెట్ పోటీలు

### వచ్చే ఏడాది కాకా వెంకటస్వామి స్మారక రాష్ట్ర స్థాయి పోటీలు
### రాష్ట్రస్థాయిలో క్రికెట్ ను అభివృద్ధి చేస్తా
### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



కాంగ్రెస్ యువనేత, తన తనయుడు గడ్డం వంశీకృష్ణ ఆలోచన తోనే తెలంగాణ స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మాజీ కేంద్రమంత్రి, స్వర్గీయ కాకా వెంకటస్వామి స్మారక మంచిర్యాల నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి జీవితం సామాన్యుడిగా ప్రారంభించి, 70వేల మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించారని తెలిపారు. సింగరేణి సంస్థ నష్టాల బారిన పడినప్పుడు 400 కోట్లను ఇప్పించి, సింగరేణిని కాపాడి, లక్ష మంది కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించారని గుర్తు చేశారు. రూరల్ డెవలప్మెంట్ కోసం 1998లో జౌళి శాఖ మంత్రి కొనసాగిన కాలంలో 5వేల బడ్జెట్ నుంచి 25 వేల బడ్జెట్ పెంచేందుకు కృషి చేశారని, ప్రస్తుతం అది లక్ష కోట్లకు చేరుకుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే కార్మికులకు పెన్షన్ ఇప్పించిన ఘనత కాక వెంకట స్వామికి దక్కుతుందన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సిఏ) అధ్యక్షునిగా తాను ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధికై క్రీడాకారులను ప్రోత్సహించానని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ కు మాత్రమే పరిమితం కాకుండా క్రికెట్ క్రీడలు తెలంగాణ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు వచ్చే ఏడాది నుంచి కాకా వెంకటస్వామి స్మారక రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి.

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి



ప్రజల సమస్యలను తక్షణం స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా అధికారులని ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి.కార్యాలయంలో ని సమావేశ మందిరం లో ప్రజావాణి నిర్వహించి 84 విజ్ఞప్తులు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సుతారపు సరళ సర్వే నెంబర్ 551 /12సి లో 3ఎకరాలు అసైన్డ్ భూమి కొనుగోలు చేసి 25 సంవత్సరాలు అయ్యిందని పట్టా ఇవ్వాలని, మరిపెడకు చెందిన మారం రాజు వెంకట అప్పారావు దరఖాస్తు ఇస్తూ 405, 406లలోని 5 ఎకరాలు తనకు విక్రయించిన కొమ్ము సత్యనారాయణనే తన పేరుపై పట్టా చేయించు కున్నారని, జిల్లాలోని చెరువులు, కుంటలు లలోని అక్రమ కట్టడాలు తొలగించాలని తోట యాదగిరి , శ్రీను, గురుమూర్తి దరఖాస్తు అందించారు. పి.అనంత్ సీరోలు లోని 65,66 లలో సర్వేయర్ కొందరితో కుమ్మక్కయి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కురవి మండలం రాజోలు లో ఎస్.కే.సైదులు ముస్లిం మైనారిటీ లమని, వచ్చే రంజాన్ కు ఆర్థిక సహాయం అందించాలని దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి లో అందించిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రచయిత్రి పద్మజ రచించిన పుస్తకం ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి



ప్రముఖ రచయిత్రి పద్మజా బొలిశెట్టి రచించిన “ఆమె ఒక నది అని ఎవరికి తెలుసు” అనే పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం బుక్ ఫెయిర్ లో ఆచార్య శ్రీ రవ్య శ్రీహరి వేదికపై నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ కవి, కథా రచయిత డైరెక్టర్ రాష్ట్ర జ్యుడీషియల్ మంగారి రాజేందర్ (జింబో) ముఖ్యఅతిథిగా హాజరై, పుస్తకాన్ని ఆవిష్కరించారు. అతిథిగా రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు మామిడి హరికృష్ణ, మరికొంత మంది ప్రముఖులు, కవులు హాజరై, రచయిత్రి పద్మజా బొలిశెట్టి మరిన్ని రచనలు చేస్తూ, గొప్ప రచయిత్రిగా ఎదగాలని అభినందించారు. ఈ కార్యక్రమానికి కవి సంగమం కవి యాకుబ్ అధ్యక్షత వహించగా, తొలిపత్రిని మహేష్ తోట అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం పుప్పాల, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రఘు, ప్రముఖ రచయిత్రి కుప్పిలి పద్మ, వెంకట్ కిషన్ ఇత్యాల తదితరులు పాల్గొన్నారు.

## సీరియల్ పోస్టర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

త్వరలో రిలీజ్ కాబోతున్న ఆటో బతుకులు సీరియల్ పోస్టర్లను పట్టణంలోని పాత బస్టాండ్ లో పట్టణ ఆటో యూనియన్ నాయకులు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఆటో కార్మికుల జీవితాలను అద్దం పట్టేలా సీరియల్ ను రూపొందించడం జరిగిందని, సీరియల్ 100 ఎపిసోడ్ లతో విడుదల కాబోతుందని తెలిపారు. ఆటో కార్మికులు ఈ సీరియల్ ను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మేడి రాజు, ఉప్పరి సుభాష్, దండిగారి శ్రీకాంత్, సీరియల్ యూనిట్ సభ్యులు పురుషోత్తం, సదానందం, కాంపెల్లి శ్రీనివాస్, పాషా, చారి, రాజు, శ్రీనివాస్, రవి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లను సోమవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ బిఆర్ఎస్ నేతలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జె రవీందర్, నాయకులు బండారి సూరిబాబు, మద్ది శంకర్, బోరిగం వెంకటేష్, తోట సురేందర్, బట్టు రాజ్ కుమార్, తిరుమల్ రెడ్డి, రాకం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)..

100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయని, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 16 ఉద్యోగాలు ఉంటేనే ఒక ఎస్సీ మహిళకు ఉద్యోగం వచ్చే అవకాశం ఉంటుందని ఉదాహరించారు. మహిళలకు రావాల్సిన ఉద్యోగాలు పురుషులకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి భంగం కలిగిస్తుందని, రిజర్వేషన్ల స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం తుంగలో తొక్కే నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. టీఎస్పీఎస్సీ నమోదు చేసుకున్న వారిలో లక్ష మంది ఆడబిడ్డలే... టీఎస్పీఎస్సీ వెబ్ సైట్ లో దాదాపు 2 లక్షల 60 వేల మంది అభ్యర్థులు నమోదు చేసుకుంటే అందులో లక్ష మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఉదాహరణకు ఒకటి నుంచి 10 వరకు రోస్టర్ పాయింట్లు ఉంటే.... ఓసీలకు 3, ఎస్సీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులకు ఒకటి చొప్పున పోస్టులు ఉన్నాయనుకుంటే బీసీ–సీ, ఎస్సీ మహిళకు ఉద్యోగం రావాలంటే శాఖలో కనీసం 16 నుంచి 20 ఉద్యోగాలు ఉంటే తప్పా వాళ్లకు న్యాయం జరగదని స్పష్టం చేశారు. కానీ ఓసీ ఆడబిడ్డకు మాత్రం కచ్చితంగా ఒక ఉద్యోగం వస్తుందని తెలిపారు. 2022లో కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్లలో ఆర్టీఏ ఉద్యోగాల భర్తీ చేపడితే గ్రూప్ 1 మల్టీజోన్ 1, గ్రూప్ 2 మల్టీజోన్ కింద 41 ఉద్యోగాలు ఉంటే... మల్టీ జోన్ 1 కింద 19 ఉద్యోగాలు ఉన్నాయని, ఇప్పటికే ఉన్న రిజర్వేషన్ల పద్ధతిలో ఉద్యోగాల భర్తీ చేస్తే మహిళలకు 6 ఉద్యోగాలు వస్తాయని, కానీ మారిన పరిస్థితుల్లో మూడు ఉద్యోగాలు మాత్రమే మహిళలకు వస్తాయని వివరించారు. మల్టీజోన్ 2లో 23 ఉద్యోగాలు ఉన్నాయని, రోస్టర్ పాయింట్లు తీసివేయడం వల్ల కేవలం 14 శాతం మాత్రమే రిజర్వేషన్లు వస్తున్నాయని చెప్పారు. ప్రతీ శాఖపై ఈ ప్రభావం పడుతుందని అన్నారు. ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలను నిర్దేశించకపోతే ఆ సందర్భంలో అధికారులకు ఏది అనిపిస్తే అది చేస్తారని, తద్వారా మహిళల ఉద్యోగావకాశాలకు భద్రత ఉండబోదని స్పష్టం చేశారు.

### కెసిఆర్ ప్రభుత్వం దాన్ని అంగీకరించబోమని హైకోర్టు తెలియజేసింది..

రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ హైకోర్టు సమర్థించిందని రాష్ట్ర ప్రభుత్వం సాకుగా చూపిస్తోందని, కానీ కేసీఆర్ ప్రభుత్వం దాన్ని అంగీకరించబోమని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు తెలియజేసిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆఘమేఘాల ఈ నెల 6న మీద హైకోర్టులో పిటిషన్ ను ఉపసంహరించుకుందని తెలిపారు. జీవో 3 ఈ ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్లకు వర్తిస్తుందా లేదా గతంలో కేసీఆర్ ప్రభుత్వం వేసిన ఉద్యోగ నోటిఫికేషన్లకు వర్తిస్తుందా అన్నదానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2 లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం కల్పిస్తామంటుంటే 33 శాతం రిజర్వేషన్ల ప్రకారం మహిళలకు దాదాపు 66 వేల ఉద్యోగాలు రావాలని, కొత్త పద్ధతి ప్రకారం మహిళలకు 66 వేల ఉద్యోగాలు వస్తాయా రావా అన్న విషయంపై కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సూచించారు. రిజర్వేషన్లలో మార్పులు చేసే ముందు మేధావులతో సంప్రదింపులు చేశారా లేదా..? పబ్లిక్ సర్వీస్ కమిషన్ తొలి చైర్మన్ ఘంటా చక్రపాణి, మహిళా అభ్యర్థులు, మహిళా హక్కుల కోసం పోరాటం చేసే వాళ్లలో మాట్లాడారా..? అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

## ఎంవి డ్రైవర్ల సమస్యలు పరిష్కరించండి

### సింగరేణి సిఎండి కి వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:





సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ఎంవి డ్రైవర్లు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని ఎంవి డ్రైవర్లు కోరారు. ఈమేరకు సోమవారం ఏరియాలో పర్యటించిన సింగరేణి సిఎండి బలరాం నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంవి డ్రైవర్లు మాట్లాడుతూ, సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఎంవి డ్రైవర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి డ్రైవర్లు ఎస్ చంద్రశేఖర్, పి లక్ష్మణ్, ఎన్ఎం శ్రీనివాస్, సిహెచ్ రమేష్, ఎండి సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో లక్ష్యాన్ని సాధించాలి

### సింగరేణి సిఎండి బలరాం నాయక్



టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదికత లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో పనిచేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ సూచించారు. సోమవారం ఏరియా పర్యటనలో భాగంగా ఆయన ఏరియాలోని కేకే ఓసిపి ని, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఎన్వికె శ్రీనివాస్, ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఓసిపి వ్యూ పాయింట్ నుండి ఓసిపి లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓసిపి అధికారులు సిఎండి బలరాం ను శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి రమేష్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఓసిపి మేనేజర్ ఎం వీరయ్య, ఓసిపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కులు పాలకుల బిక్ష కాదు

### విఏసిసి ఛైర్మన్ రాజలింగు మోతె

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-



మానవ హక్కులు పాలకుల బిక్ష కాదని విజిలెన్స్,యాంటీ కరప్షన్ కౌన్సిల్ (విఏసిసి) ఛైర్మన్, అడ్వకేట్, డాక్టర్ రాజలింగు మోతె తెలిపారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని విఏసిసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన వేల్పుల వెంకటస్వామిని నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజలింగు మోతె మాట్లాడుతూ, మానవ హక్కులు ప్రతి వ్యక్తికి పుట్టుకతో వచ్చే హక్కులనీ, ప్రతి సామాన్యుడికి ఈ హక్కులు అత్యవసరమైనవి అని తెలిపారు. దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలు సర్వసాధారణ మయ్యాయని, ప్రజా ప్రతినిధులు తమ ఊకదంపుడు ఉపన్యాసాలలో చెబుతున్నట్టుగా చట్టం ముందు అందరూ సమానులే అంటున్నట్లు, వారి పాలనలో మాత్రం ఆచరణలో కనిపించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు చెబుతున్నది ఒకటని ఆచరిస్తున్నది ఇంకొకటిగా ఉందన్నారు. దేశంలో మహిళలు, బాలికల పట్ల హత్యలు, జాతి వివక్ష దాడులు నేటికి సమాజంలో కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వాలు మాత్రం మానవ హక్కుల ఉల్లంఘన పట్ల చిత్త శుద్ధితో ముందడుగు వేసినట్లు కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కలవల సతీష్ కుమార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యుత్ డీఈలపై వేటు

హైదరాబాద్–ఫిబ్రవరి 19 విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో ఇద్దరు డీఈలపై వేటు పడింది. హైదరాబాద్ గచ్చిబౌలి డీఈ గోపాలకృష్ణ, మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు సస్పెన్షన్ అయ్యారు. ఎల్ సీలు తీసుకోవడం, నిరంతర విద్యుత్ సరఫరాలో గోపాల కృష్ణ నిర్లక్ష్యం బయటపడంతో అతన్ని సస్పెండ్ చేశారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రమైన గచ్చిబౌలి డీఈగా గోపాలకృష్ణ దీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. ఆయనపై ఇంతకుముందు కూడా ఫిర్యాదులు చేసినప్పటికీ.. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆయన అలానే కొనసా గాడు. కానీ ఈసారి మాత్రం ఆయన చర్యలను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిం ది. మరోవైపు మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు.. వ్యవసాయ విద్యుత్ సరఫరా విష యంలో నిర్లక్ష్య పాత్ర వహించడంతో ఆయనకు వేటు తప్పలేదు. చేసిన నిర్లక్ష్యానికి తగిన మూ ల్యం చెల్లించుకున్నారు.మరోవైపు..సైబర్‌సిటీ, నల్లగొండ ఎస్ఈలకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చారు అధికారులు. దక్షిణ డిస్కం సీఎండి ముష్రాఫ్ అలీపై కఠిన చర్యలు తీసుకోనుంది.

## శ్రీకల్కి ధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

### శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తర్ ప్రదేశ్ లో పర్యటిస్తున్నారు. సంభాల్ జిల్లాలో శ్రీకల్కి ధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీకల్కీ ధామ్ టెంపుల్ నమూనాను ఆవిష్కరించారు. అనంతర సభలో ప్రసంగించారు. ఈ ఆలయాన్ని శ్రీకల్కి ధామ్ నిర్మాణ్ ట్రస్ట్ నిర్మిస్తోంది. ఈ ట్రస్టుకు ఛైర్మన్ గా ఆచార్య ప్రమోద్ కృష్ణం వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, శ్రీకల్కి ధామ్ నిర్మాణ్ ట్రస్ట్ ఛైర్మన్ ఆచార్య ప్రమోద్ కృష్ణం పాల్గొన్నారు. భారీగా భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలో పలువురు సాధువులు, మత పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.ప్రజల స్ఫూర్తితో మరో పవిత్ర స్థలానికి శంకుస్థాపన జరిగిందని ప్రధాని మోదీ అన్నారు. ఆచార్యులు, సాధువుల సమక్షంలో గొప్ప కల్కి ధామ్‌కు శంకుస్థాపన చేసే అదృష్టం తన లభించిందన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

## ఈడీని మూసేస్తే బీజేపీ ఖాళీ అవుతుంది

(మొదటిపేజీ తరువాయి)

రాజే వంటి బీజేపీ నేతలు సొంత పార్టీలను ఏర్పాటు చేసుకుంటారని అన్నారు.కాంగ్రెస్ నేత, న్యాయవాది అభిషేక్ సింఘ్వీ నివాసంలో ఆదివారం లంచ్ సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఈడీ ఇచ్చిన ఆరు సమన్లను కేజ్రీవాల్ దాటవేసిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమైనవని, రాజకీయ ప్రేరేపితమైనవని కేజ్రీవాల్ విమర్శించారు. తనను ఎన్నికల్లో ప్రచారం చేయకుండా నిరోధించడానికే సమన్లు పంపించినట్లు ఆయన ఆరోపించారు. ఈ కేసులో ఆప్ కీలక నేతలైన సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లను ఈడీ అరెస్ట్ చేసి, జైలులో వేసింది.

## తమిళనాడులో కొత్త పార్టీల హవా

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. 2024లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వకూడదని కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లాల వ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదుకు క్యాంపులు ఏర్పాటు చేయాలని పార్టీ ముఖ్య నాయకులకు ఆదేశించారు. అందుకోసం పార్టీలో కొందరు మహిళలకు నియామకాలు చేపట్టాలని తెలిపారు. వీరితో ప్రత్యేకంగా మహిళా విభాగం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక యాప్ రూపొందిస్తున్నట్లు సమాచారం. 2 కోట్ల మందిని పార్టీ సభ్యులుగా చేర్చాలని అందుకు తగిన కార్యాచరణను మార్గదిర్దేశం చేశారు. కోలీవుడ్ స్టార్ హీరో దళపతిగా పేరున్న విజయ్ ఫిబ్రవరి 2న తమిళగ వెట్రి కళగం అనే పేరుతో సొంత రాజకీయ పార్టీని ప్రకటించారు. గత కొంత కాలంగా ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో ఉన్న విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం చేతిలో రెండు లు ఉన్నప్పటకీ వాటిని త్వరితగతిన పూర్తిచేసుకుని ప్రజల్లోకి వెళ్లాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ తరుణంలోనే పార్టీ ముఖ్య సభ్యులతో కీలక సమావేశం నిర్వహించి ఈ నిర్ణయాలు తీసుకోవడం తమిళనాడులో రాజకీయంగా సంచలనం సృష్టిస్తోంది.

## డీఎంకే పార్టీతో కమల్ హాసన్ పొత్తు

(మొదటిపేజీ తరువాయి)

రెండు రోజుల్లో శుభవార్తతో మిమ్మల్ని కలుస్తానని, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పనులు బాగానే జరుగుతున్నాయని, మంచి అవకాశం వస్తుందని, పొత్తుకు సంబంధించి రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు.కమల్ హాసన్ తన అప్ కమింగ్ మూవీ 'థగ్ లైఫ్' ప్రిపరేషన్ వర్క్స్ తర్వాత అమెరికా నుంచి సోమవారం చెన్నై చేరుకున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్, కమల్ హాసన్ పార్టీలో పొత్తు పెట్టుకుంటామని హింట్ ఇచ్చారు. అయితే, ఎన్నికల సమయంలో పొత్తుపై పార్టీ నేతలు నిర్ణయం తీసుకుంటారని అన్నారు. అదే సమయంలో.. సనాతనధర్మం గురించి మాట్లాడి దేశవ్యాప్తంగా విమర్శలు పాలైన ఉదయనిధి స్టాలిన్ గురించి ఉద్దేశిస్తూ.. చిన్న పిల్లవాడిని(ఉదయనిధి)ని టార్గెట్ చేస్తున్నారని, ఆయనను సమర్థిస్తూ కమల్ మద్దతు తెలిపారు. 2018లో కమల్ హాసన్ 'మక్కల్ నీది మయ్యంని స్థాపించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూశారు. 2022 డిసెంబర్ నెలలో తమిళనాడులో రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'లో కమల్ హాసన్ కలిసి నడిచారు.

## రైతుసంఘాలకు కేంద్రం పలు ప్రతిపాదనలు



(మొదటిపేజీ తరువాయి)

తమ సంఘాలతో చర్చించి, నిపుణుల అభిప్రాయాలు కూడా తీసుకుని ఒక నిర్ణయానికి వస్తామని వివరించారు. అయితే రైతు రుణమాఫీ వంటి డిమాండ్లు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని, దానిపై రెండ్రోజుల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. ప్రస్తుతానికి ఢిల్లీ చలో కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు తెలిపారు. మరోవైపు నిరసనలో పాల్గొన్న వృద్ధ రైతు గుండెపోటుతో మరణించాడు. పంజాబ్-హర్యానా సరిహద్దు ప్రాంతమైన శంభులో ఘటన జరిగింది. కనీస మద్దతు ధరతోపాటు పలు డిమాండ్ల సాధన కోసం రైతులు మరోసారి పెద్ద ఎత్తున నిరసన తెలపడానికి ఢిల్లీ బాటపట్టారు. అయితే హర్యానాలోని శంభు సరిహద్దు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో రైతులు అక్కడ పెద్ద సంఖ్యలో మోహరించారు. శుక్రవారం ఉదయం 78 ఏళ్ల రైతుకు గుండెపోటు వచ్చింది. దీంతో తెల్లవారుజామున 4 గంటలకు రాజ్‌పురాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాటియాలాలోని ప్రభుత్వ రాజింద్ర ఆసుపత్రికి అతడ్ని రిఫర్ చేశారు. అక్కడకు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తుండగా ఆ వృద్ధ రైతు మరణించాడు. మృతుడ్ని పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాకు చెందిన జ్ఞాన్ సింగ్‌గా గుర్తించారు. తొలి విడత నిరసనలో కూడా పలువురు రైతులు చనిపోయారు. మరోవైపు చండీగఢ్‌లో రైతు సంఘాల నేతలతో కేంద్ర మంత్రులు జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఇప్పటి వరకు మూడు దఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. హర్యానా ప్రభుత్వం, పోలీసుల చర్యలపై రైతు సంఘాల నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంఎస్‌పీకి చట్టపరంగా హామీ, ఇతర డిమాండ్లపై చర్చించారు.

## బీజేపీ,బీజేపీ పొత్తుపై ఊహాగానాలు!!

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకోవాలంటే మెజారిటీ లోక్‌సభ సీట్లలో గెలవడం బీఆర్ఎస్‌కు చాలా ముఖ్యం. రేపు జాతీయ పార్టీ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్లాలన్నా.. అంతా నెంబర్ గేమ్‌లోనే ఉంటుంది. అందుకే, లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకున్నారు కేసీఆర్. మొన్నటి ఎన్నికల్లో మొత్తం 7 పార్లమెంట్ సెగ్మెంట్లలోని అసెంబ్లీ నియో జక వర్గాల్లో బీఆర్ఎస్‌కు ఆధిక్యత కనిపించింది. అంటే, ఆ ఏడు పార్లమెంట్ స్థానాలపై గట్టిగా ఫోకస్ పెడితే కచ్చితంగా గెలవొచ్చనే భావనలో ఉందీ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న నినాదం ఈ రెండు పార్టీలను బాగా దెబ్బతీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు టాపిక్ వెళ్లిపోయింది. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్.. వీళ్లంతా పొత్తు ఉండబోదని క్లారిటీ ఇస్తున్నారు. కానీ ఆకస్మాత్తుగా కేసీఆర్ ఢిల్లీ పర్యటన సమాచారంతో మళ్లీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## అంతర్జాతీయ సంస్థ భారీ పెట్టుబడి

(మొదటిపేజీ తరువాయి)

యూనిట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల రానున్న మూడేళ్లలో దాదాపు 400 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. తెలంగాణలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలు కోర్ రంగాలుగా ఉన్నాయని, ఈ రంగాల్లో అనేక ఎంఎస్ఎంఈ పరిశ్రమలు ఉన్నాయని పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, సాఫ్రాన్, జీఈ ఏవియేషన్ వంటి సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందని వివరించారు. ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులను అందుకుందని తెలియజేశారు.

# ప్రధాని మోడీ జమ్మూలో పర్యటన

### పలు ప్రాజెక్టులను ప్రారంభించే అవకాశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 20న జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులన్నింటి ఖర్చు రూ.30,500 కోట్లు. జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రెండో పర్యటన ఇది. ప్రధాని ఈ పర్యటనను జాతికి అంకితం చేయనున్నారు. ఈ సమయంలో ప్రధాని మోడీ జమ్మూలో నిర్మించిన ఎయిమ్స్ ను కూడా ప్రారంభించబోతున్నారు. ఈ ఆసుపత్రికి పునాది రాయిని మోడీ 2019 ఫిబ్రవరిలో వేశారు. ఎయిమ్స్ ప్రారంభోత్సవంతో కాశ్మీర్‌తో పాటు లేహ్ లడఖ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు చికిత్స కోసం అక్కడక్కడ తిరగాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా 48.1 కి.మీ పొడవైన బనిహాల్-సంగల్దాన్ రైల్వే సెక్షన్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ రైలు విభాగం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలుపుతూ 272 కి.మీ పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు విభాగంలో ముఖ్యమైన భాగం. రాంబన్ జిల్లా చుట్టుపక్కల గ్రామాల ప్రజలలో ఈ రైల్వే సెక్షన్ పట్ల చాలా ఉత్సాహం ఉంది. దీంతో ప్రతి సీజన్‌లోనూ తక్కువ ఖర్చుతో ఆ ప్రాంత ప్రజలకు నమ్మకమైన రవాణా సౌకర్యం లభిస్తుంది. దేశవ్యాప్తంగా విద్యను ప్రోత్సహించేందుకు పలు విద్యాసంస్థలకు శంకుస్థాపన చేయడమే కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించిన సంస్థలను కూడా ఆయన ప్రారంభిస్తారు. ఇందులో దాదాపు రూ.13,375 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దేశంలో మూడు కొత్త ఐఐఎంలు అంటే ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్ గయా, ఐఐఎం విశాఖపట్నంలను జమ్మూ నుంచే ప్రారంభించనున్నారు. కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా 13 కొత్త నవోదయ విద్యాలయ భవనాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. ఇవి కాకుండా, ఇతర సంస్థలు కూడా ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చడంలో ఇది ఒక ముఖ్యమైన దశగా పరిగణించబడుతుంది. ఇదిలా ఉండగా, జమ్మూ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనానికి కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ కొత్త టెర్మినల్ 40 వేల చదరపు మీటర్లలో విస్తరించి ఉంది. ఇందులో సుమారు 2000 మంది ప్రయాణికులకు సేవలను అందించవచ్చు. దీనితో పాటు, ఈ టెర్మినల్‌లో ఆధునిక సౌకర్యాలు కూడా ఉంటాయి.



ఈ కార్యక్రమంలో జమ్మూ : కత్రా మధ్య నిర్మించిన ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వే రెండు ప్యాకేజీలతో పాటు ఇతర ముఖ్యమైన రహదారి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. జమ్మూలో కామన్ యూజర్ ఫెసిలిటీ పెట్రోలియం డిపోను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. దీని వ్యయం సుమారు రూ. 677 కోట్లు.

# సార్ మమ్మల్ని ఆదుకోండి..

### సీఎం రేవంత్‌కు 2008 డీఎస్సీ అభ్యర్థుల అభ్యర్థన

హైదరాబాద్,ఫిబ్రవరి19 : 2008లో నాటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని చెప్పింది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న.. జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశారు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలిపోయాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి వారు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయత్నాలు చేశారు. 2013 జూలై 15న సుప్రీంకోర్టు బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే న్యాయం చేస్తామని చెప్పి ఇందిరా పార్కులో హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది. 2016 జనవరి 3వ తేదీన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఈడీ అభ్యర్థుల ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వారం రోజుల్లోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పని పూర్తయ్యే వరకు ఇక్కడే ఉండాలంటూ మంజీరా గెస్ట్ హౌస్‌లో సదుపాయం కల్పించాలని చెప్పారు. ప్రతినిధుల బృందం దాదాపు వారం రోజుల పాటు మంజీరా గెస్ట్ హౌస్‌లో ఉండి ఎదురు చూశారు. కానీ హామీ అమలు చేయలేదు. ఆ తర్వాత వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. 2017 ఫిబ్రవరి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 27 సెప్టెంబర్ 2022న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునిచ్చాయి. పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని గురువారం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండని ఆదేశించింది. ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల కింద డీఎస్సీ 2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. తాజా తీర్పు ప్రకారం మరో 50 మందికి పోస్టింగ్స్ ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

# రాహుల్‌గాంధీ యాత్రలో పాల్గొనను



### అఖిలేశ్ యాదవ్ సంచలన ప్రకటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్ష ఇండియా కూటమి వరుస షాక్‌లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వరుసగా ఒక్కొక్క పార్టీలు కూటమిని వీడుతుండటం.. పలు పార్టీలు సీట్లపై తేల్చిచెప్పాలని నిలదీస్తుండటంతో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే.. కూటమిలోని కీలక నేత నితీష్ కుమార్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమితో జత కట్టగా.. సీట్ల విషయంలో విభేధాలు తలెత్తడంతో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్ లో కాంగ్రెస్‌కు సీట్లు ఇవ్వబోమని ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టంచేశారు. అంతేకాకుండా.. జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. కశ్మీర్‌లో తమకు ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ కూడా కాంగ్రెస్ తో అంటిముట్టకుండానే వ్యవహరిస్తూ ఒక్కోచోట అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది.. పంజాబ్‌లోనూ కూటమితో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగుతామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లో కూటమితో సంబంధం లేకుండా 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించిన సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్.. తాజాగా.. సంచలన వ్యాఖ్యలు చేసి ఇండియా కూటమిని మరోసారి ఇరకాటంలో పడేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తర ప్రదేశ్ లో కొనసాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో సమాజ్‌వాదీ పార్టీ చేరడంపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. సీట్ల పంపకం జరిగితేనే యాత్రలో పాల్గొంటానని తేల్చి చెప్పారు. సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని.. ఖరారు అయితేనే పార్టీ చేపట్టిన యాత్రలో పాల్గొంటానని తెలిపారు. సోమవారం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. పొత్తుకు సంబంధించి ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, తమకు జాబితా అందిందని తెలిపారు. ఎంపీ సీట్లకు సంబంధించిన జాబితా కూడా ఇచ్చామని చెప్పారు. సీట్ల పంపకం ముగిసిన వెంటనే సమాజ్ వాదీ పార్టీ తమ న్యాయ యాత్రలో చేరుతుందని స్పష్టంచేశారు. కాగా.. అంతకుముందు అఖిలేష్ యాదవ్.. యూపీలోని 80 పార్లమెంట్ స్థానాల్లో 15 సీట్లను మాత్రమే కాంగ్రెస్ కు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.. దీనిపై కాంగ్రెస్ నిర్ణయం తర్వాత.. తాను ఆలోచిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఇలా.. ఇండియా కూటమిలో.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోతీరులా పరిస్థితి మారిపోయింది.. కీలక పార్టీలన్నీ షాకిస్తుండటంతో ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందా.. అన్న సందేహాలు కూడా కలుగుతుండటం.. చర్చనీయాంశంగా మారింది.

# మరోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : మనీలాండరింగ్ సంబంధించిన ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరుకాబోరని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వర్గాలు సోమవారం తెలిపాయి. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమని, సమన్ల చెల్లుబాటు అంశం ప్రస్తుతం కోర్టులో ఉందని ఆప్ పేర్కొంది. పదేపదే సమన్లు పంపే బదులు ఈడీ కోర్టు నిర్ణయం కోసం వేచిచూడాలి' అని పార్టీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 కేసులో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ దర్యాప్తుకు సంబంధించి ఈడీ సమన్లను కేజ్రీవాల్ ఐదోసారి దాటవేశారు. దీంతో ఈడీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేజ్రీవాల్ ఫిబ్రవరి 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. వర్చువల్ గా హాజైన కేజ్రీవాల్ తాను కోర్టు ప్రొసీడింగ్స్ లో పాల్గొనాలని అనుకున్నానని, అయితే బడ్జెట్ సమావేశాల కారణంగా హాజరు కాలేకపోయానని కోర్టుకు తెలిపారు. అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా కేజ్రీవాల్ దాఖలు చేసిన మినహాయింపు పిటిషన్ను శనివారం అనుమతించారు. కోర్టులో హాజరు కోసం మార్చి 16, 2024 ను వాయిదా వేశారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50కి అనుగుణంగా హాజరు కానందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్లోని సెక్షన్ 190 (1)(ఎ), 200, ఇండియన్ పీనల్ కోడ్లోని సెక్షన్ 174, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) సెక్షన్ 63(4) కింద ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది. మద్యం విధాన రూపకల్పన, ఖరారుకు

## నేటి నుండి "సమతా కుంభ్-2024"

- సీఎం రేవంత్‌ను కలిసిన త్రిదండి చిన్నజీయర్
- సమతా కుంభ్-2024కు ప్రత్యేక ఆహ్వానం

హైదరాబాద్,ఫిబ్రవరి19 :ముచ్చింతల్‌లోని రామానుజ విగ్రహం, సమతా స్ఫూర్తిని చాటుతున్న తీరును విశదీకరించారు. ఈ దివ్య భవ్య కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతానని చిన్నజీయర్ స్వామీజీతో చెప్పడంతో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు పోలీసు ఉన్నతాధికారులు.శంషాబాద్ మండలం ముచింతల్‌లో 20వ తేదీ నుండి 3మార్చి వరకు భగవద్ రామానుజుల "సమతా కుంభ్-2024" నిర్వహించనున్నారు. ఈ మహోత్సవానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, జీయర్ సంస్థల ముఖ్యులు ఎర్నేని రామారావులు కలసి ఆహ్వానించారు.సమతా కుంభ్ 2024 మహోత్సవాలకు విచ్చేయవలసిందిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్. ఈ సందర్భంగా ఫిబ్రవరి 19న ఉదయం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు స్వామీజీ. ముఖ్యమంత్రికి మంగళాశాసనాలు అందించారు.శ్రీ రామానుజాచార్య-108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాలకు విచ్చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. జగదాచార్యులైన భగవత్ రామానుజుల జీవిత విశేషాలను ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. తప్పకుండా ఈ కార్యక్రమానికి విచ్చేసి రామానుజుల దివ్య మూర్తిని దర్శించుకుంటా మన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి పుష్ప గుచ్చాం అందించారు త్రిదండి చిన్నజీయర్. దానికంటే ముందు స్వామీజీని సీఎం రేవంత్ మర్యాదకపూర్వకంగా స్వాగతం పలికారు. ఆ తరువాత కాసేపు ఆధ్యాత్మిక తత్వంతో ముచ్చటించుకున్నారు.

## మూసీ క్లీనింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. మూసీ రివర్ బౌండరీస్ లొకేషన్ స్కెచ్ తో పాటు పలు వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా.. మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశం ఇచ్చారు. ఇందుకోసం ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం తెలిపారు. అధికారులకు పని విభజన చేసి.. మూసీ నదీ పరివాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.రివ్యూ అనంతరం.. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కూడా వెళ్లారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో భేటీ కానున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక, రాష్ట్రంలో కార్పొరేషన్ పదవుల భర్తీ, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై హైకమాండ్‌తో రేవంత్ చర్చించనున్నట్లు సమాచారం తెలుస్తోంది?.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (23-02-24)RR_times of varha main (13-2).qxd 2/23/2024 6:28 AM Page 10






## మరోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : మనీలాండరింగ్ సంబంధించిన ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరుకాబోరని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వర్గాలు సోమవారం తెలిపాయి. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమని, సమన్ల చెల్లుబాటు అంశం ప్రస్తుతం కోర్టులో ఉందని ఆప్ పేర్కొంది. పదేపదే సమన్లు పంపే బదులు ఈడీ కోర్టు నిర్ణయం కోసం వేచిచూడాలి' అని పార్టీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 కేసులో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ దర్యాప్తుకు సంబంధించి ఈడీ సమన్లను కేజ్రీవాల్ ఐదోసారి దాట వేశారు. దీంతో ఈడీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేజ్రీవాల్ ఫిబ్రవరి 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. వర్చువల్ గా హాజరైన కేజ్రీవాల్ తాను కోర్టు ప్రొసీడింగ్స్ లో పాల్గొనాలని అనుకున్నానని, అయితే బడ్జెట్ సమావేశాల కారణంగా హాజరు కాలేకపోయానని కోర్టు కు తెలిపారు. అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా కేజ్రీవాల్ దాఖలు చేసిన మినహాయింపు పిటిషన్ను శనివారం అను మతించారు. కోర్టులో హాజరు కోసం మార్చి 16, 2024 ను వాయిదా వేశారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50కి అనుగుణంగా హాజరు కానందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్లోని సెక్షన్ 190 (1)(ఎ), 200, ఇండియన్ పీనల్ కోడ్లోని సెక్షన్ 174, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) సెక్షన్ 63(4) కింద ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది. మద్యం విధాన రూపకల్పన, ఖరారుకు

## అండర్సన్‌ను తప్పక కొనసాగించాల్సిందేనా?

భారత్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను విజయంతో ప్రారంభించిన ఇంగ్లండ్ క్రికెట్ జట్టు.. ఇప్పుడు సిరీస్‌ను కాపాడుకునే స్థితికి చేరుకుంది. వరుసగా 2 టెస్టు మ్యాచ్‌ల్లో ఓటమిని చవిచూసింది.దీంతో బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లిష్ జట్టు సిరీస్‌లో నిలవాలంటే రాంచీలో జరిగే నాలుగో టెస్టులో తప్పక గెలవాలి. ఫిబ్రవరి 23 శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే ఈ టెస్ట్ మ్యాచ్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్‌ని ప్రకటించింది. తుది జట్టులో రెండు ప్రధాన మార్పులు చేసింది. భారత్‌తో ఆడిన 4 మ్యాచ్‌ల్లో 21 వికెట్లు తీసిన ఓలీ రాబిన్ సన్ ను బరిలోకి దింపింది. వరుసగా నాలుగో టెస్టు మ్యాచ్‌కి, ఇంగ్లండ్ తన బ్యాటింగ్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు కానీ బౌలింగ్‌లో రొటేషన్‌ను కొనసాగించింది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌కు దూరమైన 41 ఏళ్ల వెటరన్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ ఆండర్సన్ వరుసగా మూడో మ్యాచ్‌కు రంగంలోకి దిగనున్నాడు. ఈసారి అతనికి విశ్రాంతి ఇవ్వబడుతుందని భావించారు. అయితే జట్టులోని ఇతర ఫాస్ట్ బౌలర్లు కూడా అంతంత మాత్రమే రాణిస్తుండడంతో అండర్సన్‌ను తప్పక కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు, పేస్ బౌలింగ్ విభాగంలో అండర్సన్‌కు అండగా నిలిచేందుకు ఇంగ్లాండ్ చివరి ప్రయత్నంగా మీడియం పేసర్ ఆలీ రాబిన్సన్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చుకుంది. రైట్ ఆర్మ్ పేసర్ రాబిన్సన్ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు.అయితే నాలుగో టెస్టులో అతను బరిలోకి దిగనున్నాడు. ఫాస్ట్ బౌలర్ మార్క్ వుడ్ స్థానంలో అతడిని చేర్చారు. 30 ఏళ్ల రాబిన్సన్ గత 7 నెలలుగా ఎలాంటి టెస్టు ఆడలేదు. జూలై 2023లో ఆస్ట్రేలియాతో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఆఖరి టెస్ట్ ఆడాడు. అయితే ఈ బౌలర్ భారత్‌తో ఆడిన 4 టెస్టుల్లో 21 వికెట్లు పడగొట్టాడు. దీంతో చివరి అస్త్రంగా భారత్ ను దెబ్బ కొట్టేందుకు రాబిన్ సన్ ను బరిలోకి దింపింది ఇంగ్లండ్. అయితే రాబిన్ సన్ తీసిన వికెట్లన్నీ ఇంగ్లండ్ గడ్డమీద వచ్చినవే. మరి భారత్ పిచ్ లపై రాబిన్ సన్ ఏ మేర రాణిస్తాడో చూడాలి. రాబిన్సన్ మాత్రమే కాదు, ప్లేయింగ్ ఎలెవన్ లో మరో ఆటగాడు చోటు దక్కించుకున్నాడు. లెగ్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్ స్థానంలో ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ మరోసారి అవకాశం దక్కించుకున్నాడు. బషీర్ విశాఖపట్నం టెస్టులో అరంగేట్రం చేసినప్పటికీ రాజ్‌కోట్ మ్యాచ్ కు దూరమయ్యాడు. ఇప్పుడు మళ్లీ తిరిగొచ్చాడు. బషీర్ తన అరంగేట్రం టెస్టులోనే కెప్టెన్ రోహిత్ శర్మతో సహా 4 వికెట్లు పడగొట్టాడు. కాగా, సిరీస్‌లోని మూడు టెస్టులు ఆడిన యువ స్పిన్నర్ రెహాన్ 6 ఇన్నింగ్స్‌లలో 11 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు.

### ఇంగ్లండ్ ప్లేయింగ్ -ఇదే..

బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), టామ్ హార్ట్లీ, ఆలీ రాబిన్సన్, జేమ్స్ ఆండర్సన్, షోయబ్ బషీర్.

# ప్రధాని మోడీ జమ్మూలో పర్యటన

### పలు ప్రాజెక్టులను ప్రారంభించే అవకాశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 20న జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులన్నింటి ఖర్చు రూ.30,500 కోట్లు. జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రెండో పర్యటన ఇది. ప్రధాని ఈ పర్యటనను జాతికి అంకితం చేయనున్నారు. ఈ సమయంలో ప్రధాని మోడీ జమ్మూలో నిర్మించిన ఎయిమ్స్ ను కూడా ప్రారంభించబోతున్నారు. ఈ ఆసుపత్రికి పునాది రాయిని మోడీ 2019 ఫిబ్రవరిలో వేశారు. ఎయిమ్స్ ప్రారంభోత్సవంతో కాశ్మీర్‌తో పాటు లేహ్ లడఖ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు చికిత్స కోసం అక్కడక్కడ తిరగాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా 48.1 కి.మీ పొడవైన బనిహాల్-సంగల్దాన్ రైల్వే సెక్షన్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ రైలు విభాగం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలుపుతూ 272 కి.మీ పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు విభాగంలో ముఖ్యమైన భాగం. రాంబన్ జిల్లా చుట్టుపక్కల గ్రామాల ప్రజలలో ఈ రైల్వే సెక్షన్ పట్ల చాలా ఉత్సాహం ఉంది. దీంతో ప్రతి సీజన్‌లోనూ తక్కువ ఖర్చుతో ఆ ప్రాంత ప్రజలకు నమ్మకమైన రవాణా సౌకర్యం లభిస్తుంది. దేశవ్యాప్తంగా విద్యను ప్రోత్సహించేందుకు పలు విద్యాసంస్థలకు శంకుస్థాపన చేయడమే కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించిన సంస్థలను కూడా ఆయన ప్రారంభిస్తారు. ఇందులో దాదాపు రూ.13,375 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దేశంలో మూడు కొత్త ఐఐఎంలు అంటే ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్ గయా, ఐఐఎం విశాఖపట్నంలను జమ్మూ నుంచే ప్రారంభించనున్నారు. కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా 13 కొత్త నవోదయ విద్యాలయ భవనాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. ఇవి కాకుండా, ఇతర సంస్థలు కూడా ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల విద్యా అవసరాలను తీర్చడంలో ఇది ఒక ముఖ్యమైన దశగా పరిగణించబడుతుంది. ఇదిలా ఉండగా, జమ్మూ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనానికి కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ కొత్త టెర్మినల్ 40 వేల చదరపు మీటర్లలో విస్తరించి ఉంది. ఇందులో సుమారు 2000 మంది ప్రయాణికులకు సేవలను అందించవచ్చు. దీనితో పాటు, ఈ టెర్మినల్‌లో ఆధునిక సౌకర్యాలు కూడా ఉంటాయి. ఈ కార్యక్రమంలో జమ్మూ : కత్రా



మధ్య నిర్మించిన ఢిల్లీ-అమృత్‌సర్-కత్రా ఎక్స్‌ప్రెస్‌వే రెండు ప్యాకేజీలతో పాటు ఇతర ముఖ్యమైన రహదారి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. జమ్మూలో కామన్ యూజర్ ఫెసిలిటీ పెట్రోలియం డిపోను అభివృద్ధి చేసే ప్రాజెక్టుకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. దీని వ్యయం సుమారు రూ. 677 కోట్లు.

# రాహుల్‌గాంధీ యాత్రలో పాల్గొనను

### అఖిలేశ్ యాదవ్ సంచలన ప్రకటన



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్ష ఇండియా కూటమి వరుస షాక్‌లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వరుసగా ఒక్కొక్క పార్టీలు కూటమిని వీడుతుండటం.. పలు పార్టీలు సీట్లపై తేల్చిచెప్పాలని నిలదీస్తుండటంతో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే.. కూటమిలోని కీలక నేత నితీష్ కుమార్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమితో జత కట్టగా.. సీట్ల విషయంలో విభేధాలు తలెత్తడంతో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్ లో కాంగ్రెస్‌కు సీట్లు ఇవ్వబోమని ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టంచేశారు. అంతేకాకుండా.. జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. కశ్మీర్‌లో తమకు ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ కూడా కాంగ్రెస్ తో అంటిముట్టకుండానే వ్యవహరిస్తూ ఒక్కోచోట అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది.. పంజాబ్‌లోనూ కూటమితో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగుతామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లో కూటమితో సంబంధం లేకుండా 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించిన సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్.. తాజాగా.. సంచలన వ్యాఖ్యలు చేసి ఇండియా కూటమిని మరోసారి ఇరకాటంలో పడేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తర ప్రదేశ్ లో కొనసాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో సమాజ్‌వాదీ పార్టీ చేరడంపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. సీట్ల పంపకం జరిగితేనే యాత్రలో పాల్గొంటానని తేల్చి చెప్పారు. సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని.. ఖరారు అయితేనే పార్టీ చేపట్టిన యాత్రలో పాల్గొంటానని తెలిపారు. సోమవారం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. పొత్తుకు సంబంధించి ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, తమకు జాబితా అందిందని తెలిపారు. ఎంపీ సీట్లకు సంబంధించిన జాబితా కూడా ఇచ్చామని చెప్పారు. సీట్ల పంపకం ముగిసిన వెంటనే సమాజ్ వాదీ పార్టీ తమ న్యాయ యాత్రలో చేరుతుందని స్పష్టంచేశారు. కాగా.. అంతకుముందు అఖిలేష్ యాదవ్.. యూపీలోని 80 పార్లమెంట్ స్థానాల్లో 15 సీట్లను మాత్రమే కాంగ్రెస్ కు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.. దీనిపై కాంగ్రెస్ నిర్ణయం తర్వాత.. తాను ఆలోచిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఇలా.. ఇండియా కూటమిలో.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోతీరులా పరిస్థితి మారిపోయింది.. కీలక పార్టీలన్నీ షాకిస్తుండటంతో ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందా.. అన్న సందేహాలు కూడా కలుగుతుండటం.. చర్చనీయాంశంగా మారింది.

## రాంచీ పిచ్‌ని చూసి షాక్‌కు గురైన బెన్ స్టోక్స్!

రాంచీ వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య శుక్రవారం నుంచి నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఇంగ్లిష్ కెప్టెన్ బెన్ స్టోక్స్ పిచ్‌ను పరిశీలించి ఆశ్చర్యపోయాడు. ఇంతకుముందు ఇలాంటి వికెట్‌ను ఎన్నడూ చూడలేదని, మ్యాచ్ జరిగే కొద్దీ ఎలా మారుతుందో చెప్పడం కష్టమని పేర్కొన్నాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది. నాలుగో మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయం సాధిస్తే.. సిరీస్ రేసులో నిలుస్తుంది. ఒకవేళ ఓడితే మరో మ్యాచ్ ఉండగానే.. సిరీస్‌ను కోల్పోతుంది. రాంచీ పిచ్‌ని పరిశీలించిన అనంతరం ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మాట్లాడుతూ 'నేను ఇంతకు ముందెన్నడూ ఇలాంటివి పిచ్ చూడలేదు. మ్యాచ్ జరిగే కొద్దీ పిచ్ ఎలా మారుతుందో చెప్పడం కష్టం. భారత్ కాకుండా ఇతర దేశాల మైదానాల్లో పిచ్ చూసిన వెంటనే ఒక అంచనాకు రావచ్చు. కానీ ఇక్కడ మాత్రం ప్రతి రోజూ ఓ సవాలే. ఇప్పటికైతే పిచ్‌పై పచ్చిక బాగానే ఉంది. కొన్నిచోట్ల పగుళ్లు కూడా కనిపిస్తున్నాయి. బ్యాటింగ్, బౌలింగ్ జట్లకు ఇబ్బందులు తప్పకపోవచ్చు' అని అన్నాడు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066